సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం



e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 28 అక్టోబర్ 2022 శుక్రవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 249



6

ఫ్యాక్షనిస్టు నోట...

## సోషలిస్టు మాటా?

● మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు



8

బీసీలపై జగన్‌రెడ్డి

## మొసలి కన్నీరు

● మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



10

మోటార్లకు మీటర్లు బిగించడం

## అన్నదాతకు ఉరివేయడమే

తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

పులివెందుల వేషాలు..

# కుప్పంలో చెల్లవు!

- జగన్‌రెడ్డి క్యారెక్టర్ ఎలాంటిదో చెప్పడానికి కుప్పంలో ప్రభుత్వ అరాచకం ఒక కేస్ స్టడీ
- భేషజాలకు పోవద్దు.... అందరినీ కలుపుకెళ్లండి!
- మంగళగిరిలో వార్ వన్ సైడ్ కావాలి లోకేష్!
- నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లతో అధినేత చంద్రబాబు సమీక్ష
- కుప్పం, మంగళగిరి సహా 111 నియోజకవర్గాల్లో ముగిసిన సమీక్షలు





4

జగన్ ప్రైవేట్ సైన్యాధ్యక్షుడిలా

# సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్

- సునీల్‌పై హైదరాబాద్, విజయవాడలలో కేసులు
- ధర్మపీఠం వంటి సీఐడీ చీఫ్ స్థానానికి అనర్హుడు
- అధికార పక్షం కళ్లల్లో ఆనందమే ఆయన లక్ష్యం
- జగన్, సజ్జల డైరెక్షన్‌లో చట్టవ్యతిరేక చర్యలు
- కళంకిత అధికారులందరినీ కోర్టు బోనెక్కిస్తాం
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య హెచ్చరిక



7

# మహాపురుషుడి మైలురాళ్లు



## ప్రధానిగా తెలుగోడు

ప్రధాని అయిన తెలుగుబిడ్డ
పి.వి.నరసింహారావు గారి
పార్లమెంట్ అభ్యర్థిత్వానికి
రాజకీయాలకు అతీతంగా
మద్దతు ఇచ్చిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## విద్యార్థులకు స్కాలర్‌షిప్

పేద విద్యార్థులకు
ప్రోత్సాహం కోసం
2003 నాటికే
6,91,000 స్కాలర్‌షిప్‌లు
అందించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


కందుకూరి వారి సంస్కారం,
గురజాడవారి ప్రబోధం,
అల్లూరి విప్లవం,
టంగుటూరి నిబ్బరం,
అమరజీవి త్యాగం
తెలుగుజాతిలో పెంచడమే
నా లక్ష్యం
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : తెలంగాణలో తొలగించిన 32 బీసీ కులాలను తిరిగి చేర్పిస్తాం
114
98% హామీల అమలు అంటే ఇదేనా?
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
నేడు
తెలంగాణలోని ఏపీ ఆస్తులు కేసీఆర్‌కు దారాదత్తం... బీసీ కులాల గురించి పట్టించుకోలేదు
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

# పులివెందుల వేషాలు కుప్పంలో చెల్లవు!






- జగన్‌రెడ్డి క్యారెక్టర్ ఎలాంటిదో చెప్పడానికి కుప్పంలో ప్రభుత్వ అరాచకం ఒక కేస్ స్టడీ
- భేషజాలకు పోవద్దు.... అందరినీ కలుపుకెళ్లండి!
- మంగళగిరిలో వార్ వన్ సైడ్ కావాలి!
- నియోజకవర్గాల సమీక్షలో అధినేత చంద్రబాబు
- కుప్పం, మంగళగిరి సహా 111 నియోజకవర్గాల్లో ముగిసిన సమీక్షలు



అమరావతి, అక్టోబరు 27(చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పులివెందులలో చేసే ఫ్యాక్షన్ రాజకీయాలు కుప్పంలో చెల్లు బాటుకావని, అరాచకాన్ని కుప్పం ప్రజలు సహించబోరని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి క్యారెక్టర్ ఏంటో తెలియాలంటే ఈప్రభుత్వం కుప్పంలో ఆయన, అయన పరివారం చేస్తున్న అరాచకాన్ని ఒక కేస్ స్టడీగా తీసుకోవచ్చని అన్నారు. అభివృద్ధి రాజకీయాలు మాత్రమే తెలిసిన కుప్పం ప్రజలకు వైసిపి అరాచక రాజకీయం కొత్తగా ఉందని, శాంతికి ముకుటైన కుప్పం ప్రజలు అరాచక రాజకీయాన్ని సహించబోరని స్పష్టం చేశారు. పార్టీ నియోజకవర్గాల ఇంచార్జ్‌లతో రివ్యూలలో భాగంగా గురువారం కుప్పం నేతలతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని 11 మంది క్లస్టర్ ఇంచార్జ్‌లు, మండల పార్టీ అధ్యక్షులతో పాటు మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, నియోజకవర్గ ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం, మనోహర్, త్రిలోక్‌తో పాటు పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. కుప్పంను తొలి నుంచి ఒక మోడల్ నియోజకవర్గంగా చేశామని... హింసను, విద్వేష రాజకీయాలను ఇక్కడి ప్రజలు అనుమతించరని చంద్రబాబు అన్నారు. సభ్యత్వ నమోదు, బాదుడే బాదుడు నిర్వహణ, ఓటర్ వెరిఫికేషన్ సహా పార్టీ కార్యక్రమాలపై అధినేత రివ్యూ చేశారు. నేతలు ఎవరూ భేషజాలకు పోవద్దని... గ్రామ స్థాయి వరకు అందరినీ కలుపుకుని వెళ్లాలని సూచించారు. కుప్పంలో ప్రజలు అభిమానంతో తనను గెలిపిస్తూ వస్తున్నారని... పులివెందుల మాదిరిగా తాను భయపెట్టి ఓట్లు వేయించుకోవడం లేదని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఒకే సింబల్‌పై అన్ని సార్లూ గెలిచిన నియోజకవర్గాలు కుప్పం, హిందూపురం అని చంద్రబాబు నాయుడు గుర్తుచేశారు. ఇదే సందర్భంలో పులివెందులలో...నేతలు,పార్టీలు, గుర్తులు ఆయా ఎన్నికల్లో మారాయని పేర్కొన్నారు. కుప్పంలో నేతలను, కార్యకర్తలను... కేసులు, దాడులు, కుల విద్వేషాలతో నైతికంగా దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని.. దీన్ని స్థానిక నాయకత్వం సమర్థంగా తిప్పి కొట్టాలని నేతలకు సూచించారు. తమకు ఊడిగం చేసే అధికారులను ఉపయోగించుకుని అరాచకాలు చేస్తున్న వైసీపీ నేతల లెక్కలు సరిచేస్తామని చంద్రబాబు చెప్పారు.

## అరాచకాన్ని దీటుగా ఎదుర్కొంటున్నాం!

ఈ సందర్భంగా సమీక్షకు వచ్చిన నేతలు స్థానికంగా జరుగుతున్న పరిణామాలను అధినేత దృష్టికి తెచ్చారు. పార్టీ నేతలపై పెట్టిన అక్రమ కేసులు, అరెస్టులు తమను భయపెట్టలేదని... పైగా అంతా ఇప్పుడు మరింత ఐక్యంగా పోరాడుతున్నామని చెప్పారు. ఈ తరహా ప్రభుత్వ పోకడలతో ప్రజల్లో అధికార పార్టీపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని వివరించారు. పొరుగు రాష్ట్రాల నుంచి, మూడు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి జనాన్ని తెచ్చినా కుప్పంలో సిఎం సభ సక్సెస్ కాకపోవడానికి స్థానికంగా వచ్చిన వ్యతిరేకతే కారణం అని నేతలు వివరించారు. కుప్పం అభివృద్ధికి రూపాయి ఖర్చు పెట్టని సీఎం... తన సభకు మాత్రం కోట్ల రూపాయలను వెచ్చించారని నేతలు తెలిపారు. నియోజకవర్గంలోని గుడిపల్లి మండలంలో మళ్లీ అక్రమ గ్రానైట్ తవ్వకాలు జరుగుతున్నాయని, శాంతి పురం మండలంలో పాఠశాలల్లో నాడు నేడు పనుల పేరుతో లక్షలు కాజేశారని నేతలు చెప్పారు. నియోజకవర్గంలోని నరేగా పనుల్లో లక్షల రూపాయల అవినీతి జరిగిందని, గుడిపల్లి మండలంలో 230 మంది వైసీపీ కార్యకర్తలకు నిబంధనలకు విరుద్ధంగా డికెటి పట్టాలు ఇప్పించే పని మొదలయ్యిందని వివరించారు. ఇక కుప్పం రెస్కో సంస్థలో అక్రమంగా నియామకాలు జరుగుతున్నాయని నేతలు చంద్రబాబుకు వివరించారు. వైసీపీ నేతలు పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం తెప్పించి విక్రయాలు సాగిస్తున్నారని తెలిపారు. హంద్రీనీవా పనులపై ప్రకటనలు తప్ప పని జరగడం లేదని వివరించారు. ఈ అంశాలపై స్థానికంగా ప్రభుత్వంపై పోరాడాలని నేతలకు చంద్రబాబు సూచించారు.

## పసుపుజెండా రెపరెపలాడాలి!

రాబోయే ఎన్నికల్లో మంగళగిరిలో తిరుగులేని విజయంతో పసుపు జెండా ఎగరాలని యువనేత లోకేష్ కు చంద్రబాబునాయుడు దిశనిర్దేశం చేశారు. మంగళగిరి నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలపై ఇంచార్జ్ నారా లోకేష్ తో పార్టీ అధినేత సమీక్ష జరిపారు. పార్టీ కార్యక్రమాలు, కమిటీల నియామకం, స్థానిక నేతల పనితీరు వంటి అంశాలపై తన వద్ద ఉన్న నివేదికల ఆధారంగా రివ్యూ చేశారు. తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం తరువాత 1983,1985 ఎన్నికల్లో మంగళగిరిలో టిడిపి గెలిచిందని...1989 నుంచి 2009 వరకు జరిగిన 5 ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా మిత్రపక్షాలకు టిక్కెట్లు ఇవ్వాల్సి వచ్చిందని చంద్రబాబు అన్నారు. పొత్తుల్లో రెండు దశాబ్దాల పాటు మంగళగిరి సీటు వేరు పార్టీలకు ఇచ్చుకుంటూ వచ్చిన కారణంగా నియోజకవర్గంలో అప్పట్లో పార్టీ బలోపేతం కాలేదని చెప్పారు. 2019 ఎన్నికల తరువాత పార్టీ యాక్టివిటీ పెంచడం, కార్యకర్తల సంక్షేమం చూడడం, ఇతర కార్యక్రమాల కారణంగా మంచి మార్పు కనిపిస్తుందని చంద్రబాబు అన్నారు. అయితే దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని, తిరుగులేని విజయంతో మంగళగిరిలో కొత్త చరిత్ర రాయాలని ఇంచార్జ్ లోకేష్‌కు పార్టీ అధినేత సూచించారు. ఈ రోజు 4 నియోజవర్గాల ఇంచార్జ్‌లతో ముఖాముఖీ భేటీలు జరిగాయి. కర్నూలు ఇంచార్జ్ టిజి భరత్, ఇచ్ఛాపురం ఇంచార్జ్ బెందాళం అశోక్ రివ్యూలకు హాజరయ్యారు. ఇప్పటికి మొత్తం 111 నియోజకవర్గాల ఇంచార్జ్‌లతో ముఖాముఖి సమీక్షలు ముగిశాయి.



# ఆకాశమే హద్దు



సంఘటనా స్థలంలో ఎల్లమ్మ మృతదేహం

## జెసిబితో తొక్కించేశారు

### వైసిపి రాక్షసపాలనకు

# పరాకాష్ట

**టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్**

విశాఖపట్నం (భీమిలి) (చైతన్యరథం), అక్టోబర్ 27: జేసీబీతో వృద్ధురాలిని తొక్కించి చంపడం వైసీపీ పాలనకు పరాకాష్ట అని, ప్రజావేదిక ధ్వంసంతో జగన్ పాలన ప్రారంభమైందన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించే ప్రజల్ని బలిగొంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొందరు అధికారులు సుపారీ గ్యాంగుల్లా తయారయ్యారని విరుచుకుపడ్డారు. విశాఖ జిల్లా ఆనందపురం మండలం పొడుగుపాలెం గ్రామంలో ఎల్లమ్మ అనే వృద్ధురాలిని జేసీబీతో తొక్కించి చంపడం వైసీపీ రాక్షస పాలనకు పరాకాష్ట అని అన్నారు. వైసీపీ నేతల ఆదేశాలతో కొంతమంది అధికారులు సుపారీ గ్యాంగుల్లా తయారయ్యారని.. వృద్ధురాలిని చంపిన అధికారులను, దీని వెనుక ఉన్న వైసీపీ నేతల్ని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న నిరుపేదలకు పట్టాలివ్వాలని లోకేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### సాఫ్ట్వేర్ యువతి హత్యని..

## ఆత్మహత్యగా చిత్రీకరించడం దారుణం

**యువనేత నారా లోకేష్**

అమరావతి(చైతన్యరథం), అక్టోబర్ 27: ప్రకాశం జిల్లాలో ఓ సాఫ్ట్వేర్ యువతిని దారుణంగా హత్య చేసి.. దానిని ఆత్మహత్యగా చిత్రీకరించడాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ నారా లోకేష్ తప్పుబట్టారు. అదనపుకట్నం కోసం వేధించి చంపిన భర్త, అత్తమామలను కఠినంగా శిక్షించాలని పోరాడుతున్న స్వాతి సోదరుడు వాసుకి అండగా ఉంటామని లోకేశ్ హామీ ఇచ్చారు. స్వాతి అనే యువతిని అత్యంత దారుణంగా చంపేస్తే.. కనిగిరి వైకాపా ఎమ్మెల్యే ఒత్తిడితో పోలీసులు ఆత్మహత్యగా కేసు నమోదు చేయడం దారుణమని.. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ మండిపడ్డారు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అయిన స్వాతిని అదనపుకట్నం కోసం వేధించి చంపిన భర్త శ్రీకాంత్, అత్తమామలను కఠినంగా శిక్షించాలని పోరాడుతున్న స్వాతి సోదరుడు వాసుకి అండగా ఉంటామని లోకేష్ హామీ ఇచ్చారు. కేసు దర్యాప్తుని ఎమ్మెల్యే పక్కదారి పట్టించడం మానుకోవాలన్నారు.

# ఫ్యాక్షనిస్టు నోట... సోషలిస్టు మాటా?



## బీసీలను అణచివేసిన జగన్‌రెడ్డి పాలన • పెత్తనమంతా ఆ ఆరుగురు రెడ్లదే!

### శాసనమండలిలో ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు

అమరావతి, అక్టోబరు 27(చైతన్యరథం): బీసీల అస్తుల్ని దిగమింగి, బీసీలను బలితీసుకుంటున్న విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో బీసీల సభ నిర్వహించడమే జగన్‌రెడ్డి బీసీలకు చేస్తున్న ద్రోహానికి నిలువెత్తు నిదర్శనమని శాసనమండలిలో ప్రతిపక్షనేత, తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. ఏపీఐఐసీ, టీటీడీ చైర్మన్, యూనివర్శిటీ వీసీలు,సలహాదారులు, ప్రభుత్వ న్యాయవాదులు సహా రాష్ట్రంలోని అన్ని కీలక నామినేటెడ్ పదవుల్లో తెలుగుదేశం ప్రభుత్వం బీసీలను నియమిస్తే ఇప్పుడు మొత్తం రెడ్లతో నింపారని గురువారం ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు. టీడీపీ హయాంలో యూనివర్శిటీ వీసీలుగా బీసీలను నియమిస్తే, జగన్‌రెడ్డి వచ్చాక వారందరినీ బెదిరించి, రాజీనామాలు చేయించి సొంతవారిని నియమించడం నిజం కాదా అని ప్రశ్నించారు. విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిలకు రాష్ట్రాన్ని అప్పగించి బడుగుబలహీన వర్గాలపై పెత్తనం చేయించడం నిజం కాదా అని అడిగారు. ఇదేనా సామాజిక న్యాయం, ఇదేనా బీసీలకు న్యాయం చేయడం అంటే అని ప్రశ్నించారు. స్వతంత్ర భారతదేశంలో జగన్‌రెడ్డి బీసీలకు చేసినంత ద్రోహం, దగా ఏ రాష్ట్రంలో ఎప్పుడూ ఎక్కడా ఏ పాలకుడూ చేయలేదని ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి దుర్మార్గమైన ప్రజాకంతక పాలనతో రాష్ట్రంలోని బీసీలు అత్యంత గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.

### బీసీలకు రాజకీయ గుర్తింపు ఇచ్చిన టీడీపీ

బీసీలకు రాజకీయంగా గుర్తింపు ఇచ్చింది, సామాజికంగా అభ్యున్నతి సాధించేలా స్వేచ్ఛ ఇచ్చింది, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రోత్సాహం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. అందుకే తెలుగుదేశం ఆవిర్భావం నుంచి తరాలు మారినా రాష్ట్రంలోని బీసీలంతా పార్టీ వెంటే ఉన్నారన్నారు. వారిని టీడీపీకి దూరం చేయాలనే కక్షతో బీసీలపై జగన్‌రెడ్డి దాడులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి ఆర్థిక మూలాలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. దశాబ్దాలుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అనుభవిస్తున్న రిజర్వేషన్లను కుట్రపూరితంగా కుదించి సుమారు 16,800 మంది బీసీలకు రాజకీయ అవకాశాలు దూరం చేశారని తెలిపారు.

### సబ్‌ప్లాన్ నిధులు రూ.30 వేల కోట్లు దారి మళ్లింపు

మూడేళ్లలో సుమారు రూ.30 వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధుల్ని దారి మళ్లించారన్నారు. బీసీ కుల గణన చేయాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ 2014లోనే తీర్మానం చేసి కేంద్రానికి పంపించిందని గుర్తు చేశారు. జగన్‌రెడ్డి దాన్ని ఆమోదించేలా కేంద్రంపై ఎలాంటి ఒత్తిడి తీసుకురాకుండా బీసీలను దగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులపై షాడోలను నియమించి పెత్తనం చెలాయిస్తున్నారని తెలిపారు. నిధుల్లేని కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించి ఉద్ధరించినట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను రద్దు చేశారని, స్వయం ఉపాధి కోసం అందించే సబ్సిడీ రుణాలు నిలిపేశారని దుయ్యబట్టారు. బీసీల అభివృద్ధి, సంక్షేమంపై వైసీపీ మంత్రులు, నేతలు నోరెత్తకుండా అణచివేస్తున్నారని అవేదన వ్యక్తంచేశారు. ఢిల్లీకి ఎన్నిసార్లు వెళ్లినా బీసీల డిమాండ్ల సాధనపై ఏ రోజూ కేంద్రాన్ని నిలదీసింది లేదన్నారు. జగన్‌రెడ్డి కుటుంబం ఫ్యాక్షనిస్టు రాజకీయాలకు పెట్టింది పేరని, ఒక ఫ్యాక్షనిస్టు సోషలిస్టు ఎలా అవుతాడో ఆయనే చెప్పాలన్నారు.ముసోలిని ఇటలీకి ప్రెసిడెంట్‌కాక ముందు సోషలిస్ట్ అని చెప్పుకునేవాడని, అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశంలో ఫాసిజాన్ని ప్రవేశపెట్టాడని వివరించారు. జగన్ కూడా ముస్సోలినికి ఏమాత్రం తీసిపోని విధంగా తన ఫాసిస్టు మనస్తత్వంతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కపట ప్రేమ చూపుతూ, బడుగు బలహీన వర్గాలను అణగదొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలోని బీసీ లంతా ఏకమై జగన్‌రెడ్డి మోసాలు, దుర్మార్గాలకు త్వరలోనే ముగింపుపలికి, నియంతృత్వానికి సమాధి కట్టడం తథ్యమని యనమల రామకృష్ణుడు హెచ్చరించారు.

# దోపిడీ బయటపడుతుందనే టిడిపి నేతల అడ్డగింత!



### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి(చైతన్యరథం), అక్టోబర్ 27: ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి అండ్ కో ఉత్తరాంధ్రను అడ్డంగా దోచుకుంటున్న వ్యవహారాలు బయటపడతాయనే ఉద్దేశంతోనే తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యాన ఈ నెల 28 నుంచి తలపెట్టిన ఉత్తరాంధ్ర సమస్యలపై పోరుబాట కార్యక్రమాన్ని అడ్డుకుంటున్నారని టిడిపి రాష్ట్ర అధ్య క్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర పోరుబాటకు బయలుదేరుతున్న టిడిపి నేతలు బుద్దా వెంకన్న, గౌతు శిరీష వంటి సీనయర్ నేతలను నిర్బంధించడాన్ని బట్టి చూస్తే జగన్‌రెడ్డి వెన్నులో వణుకు మొదలైనట్లు స్పష్టమవుతోందన్నారు.

ఉత్తరాంధ్రలో జె-గ్యాంగ్ దోపిడీ బండారాన్ని బయటపెట్టేందుకు బయలుదేరిన టిడిపి నేతలను అడ్డుకోవడం అప్రజాస్వామికం. ప్రశ్నించే గళాలపై జగన్‌రెడ్డి పోలీసులతో చేయిస్తున్న దమనకాండను తీవ్రంగా ఖండిస్తూ ఉత్తరాంధ్ర సమస్యలపై పోరుబాటను విజయవంతం చేయాల్సిందిగా పార్టీ శ్రేణులకు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

## జగన్ ప్రైవేట్ సైన్యాధ్యక్షుడిలా

# సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్

- సునీల్‌పై హైదరాబాద్, విజయవాడలలో కేసులు
- ధర్మపీఠం వంటి సీఐడీ చీఫ్ స్థానానికి అనర్హుడు
- అధికార పక్షం కళ్లల్లో ఆనందమే ఆయన లక్ష్యం
- జగన్, సజ్జల డైరెక్షన్‌లో చట్టవ్యతిరేక చర్యలు
- కళంకిత అధికారులందరినీ కోర్టు బోనెక్కిస్తాం
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

అమరావతి, అక్టోబరు 27( చైతన్యరథం): సీఐడీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ ముఖ్యమంత్రి జగన్ ప్రైవేట్ సైన్యాధ్యక్షుడిలా పనిచేస్తున్నారని, తక్షణమే ఇతన్ని ఆ పదవి నుంచి తొలగించాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... సీఐడీ అనేది ధర్మపీఠం వంటిదని, ఇది అందరికీ సమన్యాయం చేయాలి. సీఐడీ చీఫ్‌గా సునీల్ కుమార్ ఏకపక్ష ధోరణితో అధికారపార్టీ కళ్లల్లో ఆనందం నింపేందుకు పనిచేస్తున్నారు. ఇలాంటి వ్యక్తికి సీఐడీ చీఫ్ గా కొనసాగే అర్హత ఏమాత్రం లేదు. సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ మానసిక స్థితి సరిగా లేదు. కుటుంబ కలహాలతో కుడితిలోపడిన ఎలుక మాదిరి కొట్టు మిట్టాడుతున్నాడు. కుటుంబానికి దూరంగా ఏకాకిలా సునీల్ కుమార్ బ్రతుకుతున్నారు. ఆయన సతీమణి విజయవాడలో 498(ఏ)సెక్షన్ కింద కేసు పెట్టినట్లు తెలుస్తోంది. హైకోర్టులో సునీల్‌కుమార్‌పై అతని అత్త మామలు రిట్ పిటిషన్ కేసు వేశారు. హైదరాబాద్‌లో సునీల్ కుమార్‌పై డొమెస్టిక్ వయలెన్స్ కేసు నమోదైంది. దీనిపై చార్జిషీటు కూడా పడింది. సునీల్ కుమార్ వేధింపులు వల్లే అతని బావ పీవీ రమేష్ సీఎం కార్యాలయంలో ఉద్యోగానికి రాజీనామా చేయాల్సివచ్చింది.



### పోస్టింగులు ఇచ్చేముందు సీఎం ఆలోచించాలి

కళంకిత అధికారి సునీల్ కుమార్‌ను సీఐడీ చీఫ్ గా రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించకుండా తక్షణమే వేరే ప్రాధాన్యత లేని పదవిలో కూర్చోబెట్టడం మంచిదని, రాష్ట్ర ప్రజలకు మేలు చేసినవారవుతారు. ముఖ్యమంత్రి కూడా ఎవరికైనా పదవులు ఇచ్చే ముందు నాలుగు సార్లు వాళ్ల మానసిక స్థితి, వ్యక్తిగత విషయాలను తెలుసుకున్న తర్వాత పదవులు ఇస్తే బాగుంటుంది. రూల్ ఆఫ్ లా కు వ్యతిరేకంగా సునీల్‌కుమార్ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాడు.

### ప్రతిపక్షంపై పక్షపాత వైఖరి

ప్రతిపక్ష నాయకులను సోషల్ మీడియాలో అధికార పక్ష నాయకులు, కార్యకర్తలు అసభ్యకర పోస్టులతో వేధిస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, నేను ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా సీఐడీ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. పక్షపాతంగా వ్యవహరిస్తోంది. మేము ఇచ్చిన ప్రతి వినతి పత్రానికి సంబంధించి యాక్షన్ టేకెన్ రిపోర్టు తప్పకుండా చట్టబద్ధంగా రాబడతాం.

### రొట్టెకు రెండు రొట్టెలు చట్టబద్ధంగా వడ్డిస్తాం

సునీల్‌కుమార్‌పై ఢిల్లీలోని డీఓపీటీ(డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్)ని కలిసి ఫిర్యాదు చేస్తాం. మానవహక్కులు, ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా సీఐడీ పనిచేస్తోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్-19కు సీఐడీ ఏపీలో తూట్లు పొడుస్తోంది. దీనికి సీఐడీ అధికారులు అంతకంతకు రానున్నకాలంలో మూల్యం చెల్లించక తప్పదని గుర్తుపెట్టుకోవాలి. సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ తో సహా కళంకిత అధికారులందరిపై చట్టబద్ధంగా న్యాయపోరాటం చేసి కోర్టు బోనులో నిలబెడతాం. రాజకీయ నాయకులు శాశ్వతం కాదనే విషయాన్ని సీఐడీ చీఫ్ గుర్తుపెట్టుకోవాలి. రానున్న కాలంలో టీడీపీ అధికారంలోకి వస్తుందని, రొట్టెకు రెండు రొట్టెలు అదనంగా, చట్టబద్ధంగా వడ్డిస్తామని వర్ల రామయ్య హెచ్చరించారు.

### అధికార పక్షం కళ్లల్లో ఆనందం కోసమే పనిచేస్తున్న సీఐడీ

సీఐడీ కేవలం అధికార పక్షానికి ఊడిగం చేయడానికే అన్నట్లు పనిచేస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను టార్గెట్‌చేసి దొంగతనంగా అరెస్టు చేయడం ఏచట్టంలో ఉందో సునీల్‌కుమార్ చెప్పాలి. సుప్రీం కోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా యూనిఫాం లేకుండా, బ్యాడ్జీలు లేకుండా, నిబంధనలను ఉల్లంఘిస్తూ నోటీసులు ఇవ్వడానికి వెళ్లిన వారి ఇళ్లల్లో లైట్లు పగులకొట్టడం, ఆ ప్రాంతం అంతా చీకటిమయం చేయడం, గోడలు దూక డం, మహిళలు ఒంటరిగా ఉన్న గదుల్లోకి చొరబడడం ఏ చట్టంలో ఉన్నాయో రాష్ట్ర ప్రజలకు సీఐడీ చీఫ్ చెప్పాలి. సీఐడీ చీఫ్ జగన్, సజ్జల డైరెక్షన్‌లో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారు. ఏపీలో సీఐడీ చట్టపరిధి దాటి ప్రవర్తిస్తోంది. వీటికి నైతిక బాధ్యత వహిస్తూ సునీల్‌కుమార్ తక్షణమే సీఐడీ చీఫ్‌గా రాజీనామా చేయాలి.

# టీడీపీ ఎన్ఆర్ఐ కమిటీల నియామకాలు

అమరావతి, అక్టోబరు 27(చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీ ఎన్ఆర్ఐ కమిటీలను రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు నియమించారు. తెలుగుదేశంపార్టీ ఎన్ఆర్ఐ కెనడా వెస్ట్ విభాగం అధ్యక్షులుగా సుమంత్ సుంకర, ఉపాధ్యక్షులుగా వీరేంద్ర జట్టి, ప్రధాన కార్యదర్శిగా రాకేష్ జమ్ముల, కోశాధికారిగా సందీప్ రెడ్డి వాసుదేవుల, ప్రాంతీయ కోఆర్డినేటర్‌గా నాని కొల్లి, మీడియా కోఆర్డినేటర్‌గా అశోక్‌రెడ్డి అవనిగడ్డలను నియమించారు. టీడీపీ ఎన్ఆర్ఐ కెనడాఈస్ట్ విభాగం అధ్యక్షులుగా మురళీకృష్ణ గాడిపర్తి, ఉపాధ్యక్షులుగా ఒంకిన శేఖర్, ప్రధాన కార్యదర్శిగా విజయ్ పమిడిముక్కల, కోశాధికారిగా రామశంకరశెట్టి, ప్రాంతీయ కోఆర్డినేటర్‌గా అన్నపూర్ణ నిమ్మగడ్డ, మీడియా కోఆర్డినేటర్‌గా భారతి దాసరిలను నియమించారు. టీడీపీ ఎన్ఆర్ఐ కెనడా సెంట్రల్ విభాగం అధ్యక్షులుగా రామకృష్ణ వడ్డెంపూడి, ఉపాధ్యక్షులుగా రాకేష్ సూరపనేని, ప్రధాన కార్యదర్శిగా మణి రాఘవ కొప్పరపు, కోశాధి కారిగా ప్రీతమ్ ముట్టూరు, ప్రాంతీయ కోఆర్డినేటర్‌గా అశోక్ బిక్కు, మీడియా కోఆర్డినేటర్‌గా తేజస్వినీ ఒరుగంటిలను నియమించారు.



దక్షిణాఫ్రికా విభాగం అధ్యక్షులు రామకృష్ణ పారా

టీడీపీ ఎన్ఆర్ఐ దక్షిణాఫ్రికా విభాగం అధ్యక్షులుగా రామకృష్ణ పారా, ఉపాధ్యక్షులుగా తేజ కొమ్మినేని, ప్రధాన కార్యదర్శిగా రమేష్‌బాబు తనాల, కోశాధికారిగా వంశీ బందారు, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రామ బుడిపూడి, ప్రాంతీయ మండలి ప్రతినిధిగా రాములు గుమ్మడిలను నియమించారు.

# బీసీలపై జగన్‌రెడ్డి మొసలి కన్నీరు

- బీసీలు రాష్ట్రానికి బ్యాక్‌బోన్ అని చెప్పి ఆ బోన్‌నే విరిచేశారు
- బీసీలకు ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి
- అది బీసీల ఆత్మవంచన సభ
- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి, అక్టోబరు 27(చైతన్యరథం): బీసీలకు పదవులిచ్చాం, నామినేటెడ్ పోస్టులు ఇచ్చామంటూ జగన్‌రెడ్డి చెబుతున్న మాటలు విని నవ్వాలో జాలి పడాలో అర్థంకాని పరిస్థితి నెలకొందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... పదవులిచ్చారు మరి పెత్తనం చేస్తున్నదెవరో కూడా జగన్‌రెడ్డి చెబితే బాగుం టుంది. మంత్రులు స్వయంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి ఎక్కడైనా ఉందా? బీసీ నాయకులకు స్వతంత్రగా మాట్లాడే స్వేచ్ఛ ఉందా? విజయసాయిరెడ్డి కనుసన్న ల్లో బీసీ సభ నిర్వహించి బీసీలను ఉద్ధరిస్తున్నామని జగన్‌రెడ్డి చెప్పించడాన్ని మించిన బీసీ ద్రోహం ఇంకోటి ఉంటుందా? బీసీ వర్గానికి చెందిన చెల్లుబో యిన వేణుగోపాల్‌ను వై.వీ.సుబ్బారెడ్డి ముందు మోకా ళ్ల దండ వేయించడమే బీసీలకిచ్చే ప్రోత్సాహమా?

### టీడీపీ హయాంలో 90శాతం సబ్సిడీతో వృత్తి పనిముట్లు

టీడీపీ హయాంలో 10శాతం కట్టుకుంటే 90 శాతం సబ్సిడీతో వృత్తి పనిముట్లు అందించాం. బీసీ లు అధికంగా ఉన్న ఉత్తరాంధ్రలో ఏం చేయాలన్నా విజయసాయిరెడ్డికి చెప్పి చేయాల్సి వస్తోంది. ఉద్యోగా లు ఇచ్చామంటున్న జగన్‌రెడ్డి, ఆ ఉద్యోగాలు ఎక్కడి చ్చారో, ఎవరికిచ్చారో లెక్కలు బయట పెట్టాలి. 2 లక్షల 30వేల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని చెప్పా రు. మూడున్నర సంవత్సరాల్లో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారు? ఎన్ని టీచర్ పోస్టులు భర్తీ చేశారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి.

రిజర్వేషన్ల ప్రకారం బీసీలకు ఎంత మందికి ఉద్యోగాలు రావాల్సివుందో తెలపాలి. అవి చేయ కుండా వాలంటీర్ పోస్టులు ఇచ్చామని చెప్పడం నయవంచన కాదా? 56 కార్పొరేషన్లు పెట్టా మంటు న్న జగన్‌రెడ్డి ఒక్క కార్పొరేషన్ కైనా ఒక్క పైసా నిధు లిచ్చారా? కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లను నియమించి కార్పొరేషన్లను నిర్వీర్యం చేయడమే మీరు బీసీలకు చేసిన మేలా? కుల వృత్తులను ప్రోత్సహించ డానికి ఏమీ చేయలేదు.

డీబీటీ ద్వారా 2 లక్షల కోట్లు ప్రజలకు ఇచ్చామనడానికి మించిన పచ్చి అబద్ధం ఇంకోటి ఉంటుందా? ఎక్కడిచ్చారో చెప్పగలరా? పేద వారికి ఇస్తున్న పెన్షన్లు చూపి బీసీలకు ఇంతి చ్చామని చెబుతున్నారు. హక్కుగా రావాల్సింది పొందుతున్నా రు. గతంలో చంద్రబాబు కూడా ఇచ్చారు. అవికా కుండా మీరేమిచ్చారో చెప్పే దమ్ముందా? గత ప్రభు త్వంలో ఇచ్చిన పెన్షన్లు, ఇతర పథకాలను కొనసాగి స్తూ కొత్తగా ఇచ్చినట్లు చెబుతున్నారు.

### సమయం వచ్చినప్పుడు బుద్ధి చెబుతారు

దొంగ లెక్కలు చెబుతుంటే నమ్మడానికి బీసీలు అమాయకులు కాదు. ఆత్మగౌరవంతో ఉంటారు. సమయం వచ్చినప్పుడు ఖచ్చితంగా బుద్ధి చెబుతారు. జీవో నెం. 217 వల్ల మత్స్యకారుల కడుపు కొడుతు న్నారు. దళారుల ద్వారా వారి పొట్టకొడుతున్న మాట వాస్తవం కాదా? మంత్రులు పదవుల కోసం కక్కుర్తి పడి జాతికి జరుగుతున్న అన్యాయంపై నోరెత్తక పోవడం సిగ్గుచేటు. చెరువులపై ఆధారపడి జీవించే మత్స్యకారవర్గాలకు టీడీపీ హయాంలో పడవలు, వలలు, మోటార్ సైకిళ్లు, ఆటోలు, జీపులు 90 శాతం సబ్సిడీతో అందించాం. జగన్ రెడ్డి వచ్చాక అన్నింటినీ నిలిపేశారు. ఏ ఒక్కరికీ పైసా ఖర్చు చిసింది లేదు. కేంద్రం నుంచి రావల్సిన ప్రోత్సాహకా లను కూడా నాశనం చేస్తున్నారు.

బీసీలు బాగా చదువుకుంటే ఎవరిపైనో ఆధార పడాల్సిన అవసరం ఉండదని భావించి బెస్ట్ అవైల బుల్ స్కూల్స్, స్కిల్ డెవలప్ మెంట్, విదేశీ విద్య వంటి పథకాలు అమలు చేశాం. జగన్ రెడ్డి వచ్చాక అన్నింటినీ తుంగలో తొక్కారు. సవాలక్ష నిబంధనల తో విదేశీ విద్య తీసుకొచ్చి బీసీలకు విదేశాల్లో చదువు కునే అవకాశాలు నాశనం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే వెళ్లిన వారికి డబ్బులు మంజూ రు చేయకుండా ఇబ్బందులు పెట్టారు. ఫీజు రీయిం బర్స్ మెంట్ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 16 లక్షల మందికి ఇస్తే, జగన్‌రెడ్డి కేవలం 9 లక్షల మందికి మాత్రమే ఇస్తున్నారు. సుమారు 7 లక్షల మంది బీసీలకు ఫీజు రీయింబర్స్ మెంట్ లేకుండా చదువులకు దూరం చేస్తున్నారు.

## 30 మంది బీసీలను హత్యచేశారు

బీసీలను ఉద్ధరిస్తామని జగన్‌రెడ్డి చెప్తే నమ్మడా నికి ఎవరూ సిద్ధంగా లేరని గుర్తుంచుకోవాలి. మూడున్నర సంవత్సరాల్లో జగన్‌రెడ్డి 30 మంది బీసీలను హత్య చేయించాడు. 650 మందిపై దాడు లు, దౌర్జన్యాలకు పాల్పడ్డారు. వందలాది మందిపై తప్పుడు కేసులుపెట్టారు. ఆస్తులు ధ్వంసం చేశారు. చివరికి సొంత ఊళ్లో, ఇళ్లలో ఉండే అవకాశం కూడా లేకుండా బెదిరింపులకు దిగారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మొద లుకుని నావరకు అందరు టీడీపీ బీసీ నేతలపై తప్పుడు కేసులు పెట్టి జైళ్లలో పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దశాబ్దాలుగా బీసీలు అనుభవి స్తున్న రిజర్వేషన్లను 10 శాతం కుదించి 16,800 మందికి రాజకీయ అవకాశాలు దూరం చేయడం బీసీలను ఉద్ధరించడమా? జగన్‌రెడ్డి బీసీలకు చేసిన ద్రోహాన్ని గుర్తించబట్టే విజయవాడలో ఏర్పాటు చేసి న సభకు ఎవరూ రాలేదు. దీంతో దిక్కులేని పరిస్థి తుల్లో తెలంగాణ నుంచి బస్సుల్లో జనాన్ని తరలిం చారు. రాష్ట్రంలోని బీసీ మంత్రులు ఒక్కసారైనా తమ జాతి గురించి ఆలోచించాలి. వారికి ఈ మూడున్నరేళ్లలో జరిగిన ద్రోహంపై జగన్ రెడ్డిని నిలదీయాలి. లేకుంటే బీసీ జాతి క్షమించదని గుర్తుంచుకోవాలి. బీసీలను అణగద్రొక్కుతూ వారిని బానిస లుగా చేయాలని జగన్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను బీసీలు చూస్తూ ఉండరని గుర్తుంచుకోవాలి. జగన్ రెడ్డిని గద్దె దించేందుకు బీసీల్లోని అన్నీ వర్గాలను ఏకం చేసి పోరాటం చేస్తామని శపథం చేశారు.

బీసీ జనగణన చేయాలంటూ దేశంలోని అనేక రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. బీసీల ఆశలకు అనుగుణంగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన మూడు నెలల్లోనే తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. కానీ, జగన్ రెడ్డి మూడున్నరేళ్ల పాటూ కనీసం కేంద్రాన్ని ప్రశ్నించిన దాఖలాలు కూడా లేవు. ఇప్పుడు, మరోసారి తీర్మానం అంటూ బీసీలను వంచించేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బోయ/వాల్మీకులు, రజకులు సహా పలు వర్గాలకు రిజర్వేషన్ మార్పు, బీసీల్లోని కేటగిరీల మార్పునకు ఎన్నో ప్రయత్నాలు చేశాం. జగన్ రెడ్డి ఎలాంటి ప్రయత్నమూ చేయకుండా ఇప్పుడు కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారు. జగన్ రెడ్డి చేస్తున్న మోసాలను నమ్మేందుకు బీసీలు సిద్ధంగా లేరు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి అబద్ధాల కోటను బద్దలుగొట్టేది బీసీలే అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# ఉద్దానం సమస్యపై అబద్ధాలు చెబుతున్న ఆరోగ్యశాఖ మంత్రి

- చంద్రబాబు చేసిన పనులను తమ ఖాతాలో వేసుకుంటున్న వైసీపీ
- ఆ ప్రాంతంలో పరీక్షలన్నీ టీడీపీ హయాంలో చేసినవే
- ఇచ్ఛాపురం శాసనసభ్యులు బెందాళం అశోక్



అమరావతి, అక్టోబరు27 (చైతన్యరథం): ఉద్దానం కిడ్నీ సమస్యపై ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఇచ్ఛాపురం శాసన సభ్యులు బెందాళం అశోక్ మండిపడ్డారు. మంగళగిరి లోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ఆరోగ్యశాఖా మంత్రికి ఉద్దానం ఎక్కడుందో తెలుసా? ఎందుకంటే అసలు సమస్య ఏంటో తెలియని మంత్రి సమస్యను పరిష్కరించేశామంటూ చెప్పడం హాస్యాస్ప దంగా ఉంది. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అం శాలపై ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఉద్దానం ఒకప్పుడు ఉద్యాన ప్రాంతం గా ప్రసిద్ధి. కానీ, నేడు కిడ్నీ సమస్యలతో ఆ ప్రాంత ప్రజలు ప్రాణాలను చేతిలో పెట్టుకుని బతుకీడుస్తున్నా రు. ఇది ఎందుకు జరుగుతోందని అనేక మంది డాక్ట ర్లు, శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు.

## ఆ పరీక్షలన్నీ టీడీపీ హయాంలో చేసినవే

తాజాగా ఆరోగ్యశాఖా మంత్రి ఉద్దానం ప్రాంతం లో 1,25,605 మందికి కిడ్నీ టెస్టులు చేసినట్లు మాట్లాడారు. ఇవన్నీ కూడా టీడీపీ ప్రభుత్వంలో జరి గినవే. కానీ, నాడు చేసిన అన్ని కార్యక్రమాలను నేడు వైసీపీ ప్రభుత్వం తన ఖాతాలోకి వేసుకోవాలను కోవ డం సిగ్గుచేటు. జార్జ్ ఇన్‌స్టిట్యూట్, టాటా ఎన్విరాన్ మెంట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ వివేకానంద్ జా ఆధ్వర్యంలో పరిశో ధన వ్యవస్థను ఏర్పాటు చేసింది తెలుగుదేశంపార్టీ. ఈ కమిటీలతో వైసీపీకి ఏం సంబంధం? నాడు పరి శోధన చేయిస్తే, దాన్ని కూడా వీరి ఖాతాలో వేసుకోవ డానికి ప్రయత్నించడం సిగ్గుచేటు.

చంద్రబాబు ఇన్ని సంస్థలను ఏర్పాటుచేసి పరిశో ధన వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం నాడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే. కాంగ్రెస్ అధికా రంలో ఉన్నప్పుడు రీసెర్చ్ పేరుతో అనేక మంది వచ్చి బాధితుల నుంచి సాంపిల్స్ తీసుకుని ఎటువంటి రీసెర్చ్ చేయకపోవడంతో బాధితులు విసిగిపోయారు. ఉద్దానం అనేది ఇచ్ఛాపురం, పలాస నియోజకర్గాల పరిధిలో ఉంటుందనే విషయం మంత్రికి తెలుసా? కిడ్నీ బాధితులు ప్రభుత్వం ద్వారా సహాయం చేయం డని కోరితే, చంద్రబాబు నాయుడు మరో ప్రశ్న కూడా లేకుండా మొట్టమొదటిసారిగా పెన్షన్ స్కీంను ప్రవేశ పెట్టారు. డయాలసిస్ చేసుకుంటున్న కిడ్నీ పేషంట్లకు రూ.250 నగదు ఫించన్, హిమోపాయిటన్ లాంటి అనేక మందులు ఉచితంగా ఇచ్చాం. అన్నింటికంటే ముఖ్యంగా ఉద్దానం ప్రాంతప్రజలకు శుద్ధమైన మంచి నీటిని అందించేలా చంద్రబాబు ఎన్టీఆర్ సుజల పథ కాన్ని ఏర్పాటు చేశారు. రూ. 2లకే 20లీటర్ల ప్యూరి ఫైడ్ వాటర్‌పథకాన్ని తీసుకొస్తే, జగన్‌రెడ్డి దాన్ని నాశ నం చేశారు. ఆరోగ్యశాఖా మంత్రిగా విడదల రజనీ ముందుగా పీహెచ్.సీ అంటే ఏమిటో, సబ్ సెంటర్లు అంటే ఏమిటో తెలుసుకోవాలి. సబ్‌సెంటర్ల పరిధిలో సైతం సెమీఆటో అనలైజర్లను తెలుగుదేశం ప్రభుత్వం పెట్టిన విషయం కూడా తెలుసుకోవాలి. సెమీ ఆటో అనలైజర్ల ద్వారా వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తిం చి వారికి మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆస్పత్రులకు పంపాం. హెచ్.ఐ.వి.పేషంట్లకు మెడాల్ సంస్థ ద్వారా స్థానికంగా అన్ని పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందిస్తే, దాన్ని కూడా జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక సర్వనాశనం చేశారు. నేడు హెచ్.ఐ.వి. వ్యాధిగ్రస్తులు విశాఖపట్నం వెళ్లాల్సిన పరిస్థితి తీసుకొ చ్చారు. అక్కడశవాలకు పోస్ట్‌మార్టంచేసేందుకు కూడా డాక్టర్లు లేరు. డాక్టర్లు లేక నాలుగు గంటలు చేయాల్సి న డయాలిసిస్ రెండు గంటలే చేస్తున్నారు. దీన్నిబట్టి కిడ్నీ రోగులు ఆరోగ్యం పట్ల వైసీపీ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యవైఖరి ప్రదర్శిస్తోందో అర్థం అవుతుంది.

## పాదయాత్రలో ఇచ్చిన హామీ ఏమైంది?

జగన్‌రెడ్డి పాదయాత్రలో ప్రతి పీహెచ్సీలో డయా లసిస్ సెంటర్ పెడతానని హామీఇచ్చారు. కానీ, నాలు గు మండలాల్లో ఏ ఒక్క మండలంలో కూడా డయా లిసిస్ సెంటర్ పెట్టలేదు. పలాసలో కిడ్నీ ఆస్పత్రికి టీడీపీ హయాంలోనే ప్రారంభోత్సవం చేశారు. మూడు న్నర సంవత్సరాల్లో ఆస్పత్రిని పూర్తి చేయడానికి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. మార్చి నాటికి కంప్లీట్ చేస్తామని మంత్రి పదేపదే చెప్పున్నారు. ఆయ న మాటలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటే పరిశోధక బృందం నివేదిక ఆధారంగా

కార్యక్రమం చేపట్టాలి. పరిశోధక బృందం ఏం చేసింది? కొత్తగా మీరేసిందా? గత ప్రభుత్వం వేసిన టీమా? ఈరోజు వరకు దానిపై ఏం సమీక్షలు చేశా రు? వచ్చిన ఫలితం చూపండి. కేవలం కలర్ ఇవ్వడా నికి ప్రయత్నిస్తున్నారు. జగన్‌కు పచ్చకామెర్లు ఉండ డంతో లోకమంతా పచ్చగా కనిపిస్తున్నట్లుంది. ప్రస్తు తం ఎన్నికలు జరిగితే పది సీట్లు గెలవడం కూడా కష్ట మేనని వారి సర్వేల్లోనే తేలింది. అయినా అన్నీ గెలిచే స్తామంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు.

## సంక్షేమ పథకాల గుట్టు రట్టు

బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్తున్నప్పుడు గ్రామాల్లో వీరు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గుట్టు తేల్చేస్తున్నారు. అధికార పార్టీ నేతల్ని చెడుగుడు ఆడుకుంటున్నారు. మంత్రులు సైతం గ్రామాల్లోకి వెళ్లడానికి భయపడుతున్నారు. ఈ సమయంలో జగన్ అన్ని సీట్లు గెలవాలని సమీక్షలు చేస్తే గెలుస్తామనుకోవడం భ్రమే. వైసీపీ నాయకులు చేసే అఘాయిత్యాలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్తాం. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలు ఆతృతగా ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని బెందాళం అశోక్ చెప్పారు.

# విజయ్‌పై బలవంతపు చర్యలు వద్దు

## సీఐడీని ఆదేశించిన హైకోర్టు

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 27: తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చింతకాయల విజయ్ కేసు పిటిషన్ను రాష్ట్ర హైకోర్టు విచారించింది. న్యాయవాది సమక్షంలో విచారణ కోరే అవకాశం పిటిషనర్‌కు ఉంటుందని ధర్మాసనం తెలిపింది. విజయ్‌పై బల వంతపు చర్యలు చేపట్టవద్దని సీఐడీని ఆదేశించింది. తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేసింది. తెదేపా నేత చింతకాయల విజయ్ కేసు విషయంలో హైకోర్టు సీఐడీని ప్రశ్నించింది. ఈ నెల 26న విచారణకు హాజరు కావాలని సీఐడీ అధికారులు.. చింతకాయల విజయ్కు ఈ నెల 22న నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. అయితే దీనిపై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రతీసారి హైదరాబా ద్లోని ఇంటికి వెళ్లి నోటీసులు అంటిస్తున్నారని పిటిషనర్ విజయ్ తరపు న్యాయవాది వీవీ సతీష్ వాదనలు వినిపించారు. తెదేపాకు, పిటిషనర్కు సంబంధం లేదని వాదనలు వినిపించారు. సాక్ష్యాలు తీసుకు రావాలని నోటీసులో పేర్కొన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం... న్యాయవాది సమక్షంలో విచారణ జరపాలని కోరే అవకాశం పిటిషనర్కు ఉంటుందని స్పష్టం చేసింది. విజయ్పై బలవంతపు చర్యలు చేపట్టవద్దని సీఐడీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను న్యాయస్థానం సోమవారానికి (ఈనెల 31) వాయిదా వేసింది.



# మోటార్లకు మీటర్లు బిగించడం అన్నదాతకు ఉరివేయడమే

- ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలు అతిక్రమించి అప్పులు
- రైతులకు మేలు చేసిన ఎన్టీఆర్
- తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



అమరావతి, అక్టోబరు 27(చైతన్యరథం): రైతుల మోటార్లకు మీటర్లు బిగించడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాలు యథాతథంగా... రాష్ట్రంలో జగన్ అండ్ కంపెనీ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగిస్తే రైతులకు పెద్దఎత్తున ప్రయోజనమని నమ్మింప చూస్తున్నారు. ఆ పద్దాన్ని పదేపదే చెప్పి నిజం చేయాలని ప్రయత్నిస్తున్నారు. మోటార్లకు మీటర్లు బిగించే ప్రక్రియలో వెనక్కి తగ్గేదే లేదు అనే రీతిలో సీఎం జగన్ వ్యవహరిస్తున్నారు. మోటార్లకు మీటర్లు బిగిస్తే రైతు మెడకు ఉరితాళ్లు బిగించినట్లే. సీఎండీ నాగార్జునరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు మోటార్లుకు మీటర్లు బిగిస్తే రైతులకు లాభం చేకూరుతుందని చెప్పడం శుద్ధ అబద్ధం. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలి. జీవో నెం.50 ద్వారా ఒప్పందం చేసుకున్నామని చెప్పడం ఒట్టి బూటకం. పైలెట్ ప్రాజెక్టు కింద స్మార్ట్ మీటర్లు బిగించిన శ్రీకాకుళం జిల్లాకు టీడీపీ రైతు విభాగం బృందం, నిపుణులు వెళ్లి చూశారు. రైతులతో మాట్లాడాం. మీటర్లు పెట్టడంవల్ల మార్పేమీ లేదని, బిల్లులు చూస్తే భయమేస్తోందని రైతులు వాపోయారు. నాణ్యమైన కండక్టర్, కొత్త ట్రాన్స్ ఫార్మర్‌లు, కొత్త సబ్‌స్టేషన్లు పెడితే రైతులకు నాణ్యమైన విద్యుత్ లభిస్తుంది. మీటర్లు బిగిస్తే లభించదు. మెడపై తలఉన్నవాడె వడూ మోటార్లకు మీటర్లు బిగించడాన్ని అంగీకరించడు.

## ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలు అతిక్రమించి అప్పులు

కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎఫ్ఆర్ బీఎం నిబంధనలు దాటి రాష్ట్రం అప్పులు చేసింది. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచింది. కొత్తగా అప్పులివ్వాలంటే పెట్టిన షరతుల్లో మోటార్లకు మీటర్లు బిగించడంకూడా ఒక షరతు. రూ.24 వేల కోట్లు అప్పుల కోసం రైతాంగాన్ని, రైతు ప్రయోజనాలను పణంగా పెట్టడానికి ప్రభుత్వం సిద్ధమైంది. బాక్సైట్,ఇసుక, సారా బట్టీలు, పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలు,ధాన్యం కొనుగోలు, అమ్మకాల్లో కమీషన్లు దండుకునే కార్యక్రమంలో జగన్ ఉన్నారు. కడపలోని షిరిడీసాయి ఎలక్ట్రికల్‌కు 6,500కోట్లు కట్టబెట్టచూస్తున్నారు. జీవో 50ని తెచ్చి రూ.3వేల కోట్లు స్వాహాచేశారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజల్ని నిలువునా మోసం చేశారు. మళ్లీ తనే ముఖ్యమంత్రి కావాలని చేసే ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. సీబీఐ, ఈడీ కేసుల నుంచి తప్పించుకోవడానికి రాష్ట్రాన్ని పణంగా పెట్టా రు. వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ చేస్తున్న సీబీఐ వేగాన్ని నియంత్రించారు. పెద్దలప్రాపకం కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు. మోటార్లకు మీటర్లు బిగిస్తే ఫోన్‌కు ముందుగా రీచార్జ్ చేసుకున్నట్లు మోటార్లకు ముందుగా డబ్బులు కట్టాలి. అప్పుడే ఆ మోటార్లు పని చేస్తాయి. కంపెనీల కమీషన్‌ల కోసమే ఈ మోటార్లకు మీటర్లు. అదానీ, అంబానీలు పెట్టబోయే సోలార్ కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకే ఈ మోటార్లకు మీటర్లు. గంగవరం, కాకినాడ పోర్టులు, కృష్ణపట్నం థర్మల్ పవర్ ప్రాజెక్టులను ప్రైవేట్‌కు అప్పగించే ప్రక్రియ సాగుతోంది. కమీషన్లు దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీలతో సంబంధం లేకుండా అందరూ కలిసి పోరాడాలి. గ్రామాల్లో రోడ్లు సరిగా లేవు. విద్యుత్ రంగంలో రైతులకు నష్టదాయక సంస్కరణలు తెచ్చారు. ప్రతిరైతును నష్టపరుస్తున్నారు.

## రైతులకు మేలు చేసిన ఎన్టీఆర్

ఎన్టీ రామారావు అధికారంలోకి వచ్చేటప్పటికి ఒక యూనిట్ విద్యుత్ 53పైసలు ఉండగా, రైతులు కట్టలేక ఇబ్బందులుపడేవారు. ఎన్టీ రామారావు అదిచూసి విద్యుత్ బిల్లులు కట్టలేని స్థితిలో ఉన్న రైతులను కాపాడడానికి శ్లాబ్ సిస్టమ్ తీసుకొచ్చారు. దీంతో రైతులకు ఎంతో మేలు జరిగింది. నదీ పరివాహక ప్రాజెక్టుల వద్ద ఉన్నపొలాలన్నింటికి నీరివ్వగలిగింది టీడీపీ ప్రభుత్వం. జగన్ రైతుల ఆలోచనల్ని పక్కదారి పట్టించారు. జగన్‌ను సాగనంపడానికి రైతులు తమవంతు ప్రయత్నం చేయాలని మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపుఇచ్చారు.

# బీసీల ఆత్మగౌరవ సభ కాదు.. బీసీల దగా కోరు సభ!

## విజయవాడలో టిడిపి నిరసన



విజయవాడ (చైతన్యరథం), అక్టోబర్ 27: బీసీలను దగా చేస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వంపై విజయవాడ విజయవాడ జిల్లా పార్టీ కార్యాలయం ఆటోనగర్ ఆవరణలో టిడిపి ఆధ్వర్యాన ప్లే కార్డుల తో నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర బి.సి నాయకులు వీరంకి వెంకట గురుమూర్తి, ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కాకు మల్లికార్జున యాదవ్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సింహాద్రి కనకాచారి మాట్లాడుతూ గత రెండు రోజులుగా వైసీపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో మంత్రులు మూడున్నర సంవత్సరాలుగా బీసీలను మరిచిపోయి ఆగమేఘాలపై బీసీలపై కపట ప్రేమ ఒలకబోస్తూ నిన్న ఆత్మగౌరవం పేరిట, ఈ రోజు మంత్రుల సన్మానాల పేరిట రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కపట నాటకానికి తెరతీశారని విమర్శించారు. బీసీ మంత్రి వేణుగోపాల్ గత మూడున్నర సంవత్సరాలు కుంభకర్ణుడి నిద్రపోయి, బీసీలకు రావాల్సిన నిధులను దారి మళ్ళిస్తూ, బీసీల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలు మరిచిపోయి, ఈరోజు బీసీలకు తెలుగుదేశం ప్రభుత్వం చేసింది ఏమీ లేదని మాయ మాటలు చెబుతూ, జగన్ రెడ్డి గారడీతో ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా స్థానిక సంస్థలకు నందమూరి తారకరామారావు హయాంలో బీసీలకు 20 శాతం రిజర్వేషన్ ఇస్తే, నారా చంద్రబాబు నాయుడు హయాంలో 33 శాతానికి రిజర్వేషన్ పెంచి, బీసీలకు రాజ్యాధికారం ఇచ్చినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి వల్లూరు మధుసూదన్ రావు , పామర్తి కిషోర్ బాబు సొంటి శివరాం ప్రసాద్ కొక్కెర తిరుపతయ్య, లుక్క అరుణ్ బాబు పడమట రామకృష్ణ, యల్లబాబు చరణ్ సాయి కె ఎస్ టి కుమార్ మర్రి వెంకటసుబ్బయ్య వల్లూరు కిరణ్ మైనార్టీ నాయకులు బాబి తదితరులు పాల్గొన్నారు.





## మరిన్ని ఆసక్తికర అంశాలతో

# అన్ స్టాపబుల్-3

### చంద్రబాబే గెస్ట్‌గా మూడో ఎపిసోడ్ ప్లాన్ ఛేంజ్!

అమరావతి(చైతన్యరథం), అక్టోబర్ 27: అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న అన్ స్టాపబుల్ మూడో ఎపిసోడ్ విషయంలో మేకర్స్ ఓ చిన్న మార్పు చేశారు. ఈసారి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గెస్ట్గా వచ్చిన రెండో ఎపిసోడ్కు సంబంధించిన అన్సెన్సార్ వీడియో స్ట్రీమింగ్ అవ్వబోతున్నట్లు తెలిపారు. వెండితెరపైనే కాకుండా బుల్లితెరపైనా నందమూరి నటసింహం బాలకృష్ణ ఫుల్ జోష్తో ప్రేక్షకులను మజా అందిస్తున్నారు. ముఖ్యంగా ఓటీటీలో ప్లాట్ఫామ్ ఆహాలో అన్స్టాపబుల్తో అయితే ప్రేక్షకులను ఊపేస్తున్నారు. ఇటీవలే ప్రారంభమైన రెండో సీజన్లో ఇప్పటికే ప్రసారమైన రెండు ఎపిసోడ్లను పూర్తి చేసుకుని వీక్షకులను బాగా ఆకట్టుకుంది. రెండో ఎపిసోడ్లో నారా చంద్రబాబు నాయుడు, లోకేష్, రెండో ఎపిసోడ్లో యంగ్ హీరోలు విశ్వక్సేన్, సిద్ధు జొన్నలగడ్డ విచ్చేసి సందడి చేశారు. ఈ రెండు ఆద్యంతం ఆసక్తిగా, ఫన్గా సాగింది. ముఖ్యంగా ఈ రెండో సీజన్ నారా చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు నారా లోకేష్తో మొదలుపెట్టడంతో వీక్షకుల్లో మరింత ఆసక్తిని రేకెత్తించింది. అందుకు తగ్గట్టుగానే వివాదాస్పద అంశాలపై బాలయ్య ప్రశ్నలు వేయడం.. అందుకు సమయస్ఫూర్తితో చంద్రబాబునాయుడు స్పందించారు. బావబావమరిది హంగామాగా సాగిన ఈ ఎపిసోడ్ ఇప్పటికీ ట్రెండ్ అవుతూనే వుంది. యుక్త వయసులో చేసిన అల్లరి పనుల నుంచి సీనియర్ ఎన్టీఆర్ రాజకీయ విషయాలు,వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో తనకున్న స్నేహం.. ఇలా పలు అంశాల గురించి చంద్రబాబు బయటపెట్టిన తీరు వీక్షకుల్ని ఆకట్టుకోవడంతో పాటు ఆశ్చర్యానికి గురిచేసింది. దీంతో మూడో ఎపిసోడ్ కోసం ఎంతో ఆసక్తిగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. అయితే మేకర్స్ ఈవారం షోలో కాస్త మార్పు చేశారు. మూడో ఎపిసోడ్ త్వరలోనే వస్తుందని చెప్పిన మేకర్స్.. నేడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆసక్తిగా సాగిన తొలి ఎపిసోడ్కు సంబంధించిన అన్సెన్సార్ వీడియోను స్ట్రీమింగ్ కాబోతున్నట్లు తెలిపారు. మోర్ ఫన్ అండ్‌మోర్ సీక్రెట్స్ పేరుతో ఈ ఎపిసోడ్ రాత్రి 12 గంటల నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు పేర్కొన్నారు. ఇందులో బాబు...బాలయ్యకు ఇంకా ఎలాంటి సీక్రెట్స్ చెప్పారో చూపించబోతున్నారు. కాగా, మూడో ఎపిసోడ్లో సీనియర్ నటి రమ్యకృష్ణ గెస్ట్గా రానుంది. ప్రస్తుతం బాలయ్య షూటింగ్లో బిజీ ఉండటం కారణంగా ఈ ఎపిసోడ్ ఆలస్యం అయినట్లు తెలుస్తోంది.



# జాతీయం
# NATIONAL NEWS



## పాక్ ఆక్రమిత కశ్మీర్ త్వరలోనే
# మన సొంతం

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆశాభావం

శ్రీనగర్, అక్టోబరు 27 : పాకిస్థాన్ ఆక్రమణలో ఉన్న కశ్మీరుపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా ఆయన చెప్పారు. త్వరలోనే అది మన సొంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీనగర్‌లో గురువారం జరిగిన 'శౌర్య దినోత్సవాల'లో ఆయన ప్రసంగించారు. 1947 అక్టోబరు 27న భారత వాయు సేన శ్రీనగర్‌లో పాకిస్థాన్ ముష్కరులతో పోరాడిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ప్రజలపై పాకిస్థాన్ అనేక అకృత్యాలకు పాల్పడుతోందని, దాని పర్యవసానాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

జమ్మూ-కశ్మీరు, లడఖ్‌లలో అభివృద్ధి ప్రస్థానాన్ని ఇప్పుడే మొదలుపెట్టినట్లు రాజ్‌నాథ్ చెప్పారు. గిల్గిట్-బాల్టిస్థాన్‌ను చేరుకుంటేనే జంట కేంద్ర పాలిత ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యం పూర్తవుతుందన్నారు. ఉగ్రవాదానికి మతం లేదని చెప్పారు. భారత దేశమే ఉగ్రవాదుల ఏకైక లక్ష్యమన్నారు. జమ్మూ-కశ్మీరుకు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన అధికరణ 370ని 2019 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినట్లు గుర్తు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దీనిని రద్దు చేయడం వల్ల జమ్మూ-కశ్మీరు ప్రజలపై వివక్ష అంతమైందని చెప్పారు.

# గుజరాత్‌కు రూ.21,935 కోట్ల మెగా ప్రాజెక్ట్

30న వడోదరలో మిలటరీ విమానాల తయారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన




న్యూఢిల్లీ, అక్టోబరు 27: గుజరాత్‌కు మిలటరీ విమానాలు తయారు చేసే రూ.21,935 కోట్ల మెగా ప్రాజెక్టు మంజూరైంది. ఈ నెల 30వ తేదీ ఆదివారం వడోదరలో ఈ ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేస్తారు. టాటా, ఎయిర్‌బస్ సంస్థలు ఉమ్మడిగా వడోదర నగరంలో మిలిటరీ విమానాలను తయారు చేయనున్నాయి. ఈ మేరకు ఒప్పందం కుదిరినట్లు రక్షణశాఖ కార్యదర్శి డాక్టర్ అజయ్ కుమార్ చెప్పారు. మన దేశంలో ఒక ప్రైవేటు కంపెనీ మిలిటరీ విమానాలు తయారుచేయడం ఇదే మొదటిసారని ఆయన తెలిపారు. సివిల్ విమానాల తయారీ కోసం కూడా దీనిని ఉపయోగించొచ్చునని వివరించారు.

ఈ ప్రాజెక్ట్ ద్వారా వేలాది ఉద్యోగాల సృష్టి జరగనుందనే అంచనాలున్నాయి. ఈ ప్రాజెక్ట్ అందుబాటులోకి వస్తే మిలిటరీ విమానాల కోసం విదేశాలపై ఆధారపడవలసిన అవసరంఉండదు. కీలకమైన మిలిటరీ టెక్నాలజీ, పరికరాల విషయంలో విదేశాల సాయం కోరవలసిన అవసరం ఉండదు. కాగా, ఎయిర్‌బస్ నుంచి 56విమానాల కొనుగోలుకు గత నెలలోనే కేంద్రప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ ఒప్పందంలో భాగంగా 16 విమానాలు తయారై సిద్ధంగా ఉన్నాయి. అవి మనకు అందవలసి ఉందని, మిగిలిన 40 విమానాలను భారత్‌లోనే తయారు చేస్తారని అజయ్‌కుమార్ చెప్పారు. కాగా, గుజరాత్ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తరుణంలో ఈ ఒప్పందం జరగడం విశేషం.

# ఐక్యరాజ్యసమితి అధికార భాషగా హిందీ



## ముమ్మర ప్రయత్నాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 27: ఐక్యరాజ్యసమితి అధికారభాషల్లో హిందీని చేర్చేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 15-17 తేదీల మధ్య ఫిజీలోని నాడిలో 12వ ప్రపంచ హిందీ సమ్మేళనం జరుగనుంది. ఈ సమ్మేళనంకు సంబంధించిన లోగో, వెబ్‌సైట్‌ను గురువారం ఇక్కడ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జైశంకర్ మాట్లాడారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్రంలో హిందీ వాడుకపై ఇప్పటికే ఎంఓయూ ఉందని చెప్పారు. ఐక్యరాజ్య సమితిలోని యునెస్కోకు సంబంధించి ఇప్పటికే హిందీని సోషల్ మీడియాలో, న్యూస్ లెటర్లలో వాడుతున్నట్లు తెలిపారు. ఐక్యరాజ్యసమితికి సంబంధించి కూడా త్వరలోనే శుభవార్త వినే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇంగ్లీష్, రష్యన్, స్పానిష్, చైనీస్, అరబిక్, ఫ్రెంచ్ మొత్తం ఆరు భాషలు ఐక్యరాజ్యసమితి అధికార భాషలుగా ఉన్నాయి. త్వరలో హిందీ కూడా అందులో చేరే అవకాశం ఉంది.






# ఆణ్వాయుధాల ఆరోపణలు అర్ధరహితం

**మా పోరాటం ఉనికి కోసమేనన్న పుతిన్**

మాస్కో: ఫ్రాన్స్, యుఎస్, యుకె వంటి పాశ్చాత్య దేశాలు తమపై చేస్తున్న అణ్వాయుధ ఆరోపణలు అర్ధంలేనివని రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కొట్టిపారేశారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత తాజాగా ప్రపంచం యావత్తు అత్యంత ప్రమాదకరమైన దశాబ్దంలోకి ప్రవేశిస్తోందని రష్యా అధ్యక్షుడు పుతిన్ గురువారం హెచ్చరించారు. పశ్చిమ ఆధిపత్యానికి వ్యతిరేకంగా విస్తృత పోరాటంలో భాగంగా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆయన ప్రస్తావించారు. ఇప్పుడు అంతర్జాతీయంగా పాశ్చాత్య ఆధిపత్యం అంతం కాబోతోందని,రష్యా కేవలం పాశ్చాత్య దేశాలను సవాలుచేయడమే కాకుండా ఉనికికోసం, తన సొంత హక్కుకోసం పోరాడుతున్నదని పుతిన్ పేర్కొన్నారు.

ఉక్రేనియన్ దళాలు మాస్కో సొంత భూభాగాన్ని స్వాధీనం చేసుకున్నందున వాటిని రక్షించుకోవడానికి మాత్రమే తాము ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. పుతిన్ సుదీర్ఘమైన ప్రశ్నోత్తరాల సెషన్‌లో వార్షిక వాల్డై డిస్కషన్ క్లబ్ సభ్యులతో తమ భావాలను పంచుకుంటూ ప్రస్తుత పరిస్థితి కొంతవరకు విప్లవాత్మకమైనది, ప్రపంచ వ్యవహారాల్లో పశ్చిమ దేశాల అవిభాజ్య ఆధిపత్యానికి కాలం చెల్లిందని పుతిన్ అన్నారు. పాశ్చాత్యులు ఇప్పటికీ ఆధిపత్యం కోసం నిరాశతో ప్రయత్నిస్తున్నప్పటికీ సాధ్యం కావడం లేదన్నారు. ప్రపంచంలోని చాలా మంది ప్రజలు ఇకపై పాశ్చాత్యుల పెత్తనాన్ని కోరుకోవడం లేదని తెలిపారు. ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితిని అధ్యక్షుడు పుతిన్ విశ్లేషిస్తూ రష్యా మనుగడ కోసం యుద్ధంగా అభివర్ణించారు. రష్యా పశ్చిమ దేశాల ఉన్నత వర్గాలను సవాలు చేయడం లేదు, రష్యా ఉనికి హక్కును కాపాడుకోవడానికి ప్రయత్నిస్తోందని చెప్పాడు.



# యుఎస్ మిలటరీ జీవాయుధ కార్యకలాపాలపై విచారణ జరపండి

**యునైటెడ్ నేషన్స్‌కు రష్యా ఫిర్యాదు**

మాస్కో: ఉక్రెయిన్‌లో అమెరికా చేపట్టి సైనిక-జీవసంబంధ కార్యకలాపాలపై అంతర్జాతీయ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి ఫిర్యాదు చేసినట్లు రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది.

ఈ మేరకు రష్యా ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉక్రెయిన్‌లో యునైటెడ్ స్టేట్స్ సైనిక-జీవసంబంధ కార్యకలాపాలపై అంతర్జాతీయ దర్యాప్తును ప్రారంభించడానికి యుఎన్ భద్రతా మండలి చైర్మన్‌తో ఫిర్యాదు చేయడం తప్ప రష్యన్ ఫెడరేషన్‌కు మరోమార్గం లేదని అన్నారు. ముసాయిదా తీర్మానంతో భద్రతా మండలిక ఫిర్యాదు దాఖలుచేసినట్లు రష్యా పేర్కొంది. ఉక్రెయిన్‌లో ప్రత్యేక సైనిక ఆపరేషన్ సమయంలో ఉక్రేనియన్ భూభాగంలో యుఎస్ సైనిక-జీవసంబంధ కార్యకలాపాల యొక్క నిజమైన స్వభావంపై వెలుగునిచ్చే సాక్ష్యాలు, సామగ్రి లభించాయని తెలిపింది.

ఉక్రెయిన్ దాడి ప్రారంభమైన కొద్దికాలానికే రష్యా సైన్యంపై ప్రాణాంతకమైన వ్యాధికారకాలను వ్యాప్తి చేయడానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం లక్ష్యంగా జీవాయుధాల అభివృద్ధిపై పరిశోధనలకు అమెరికా నిధులు సమకూరుస్తోందని ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను అమెరికా కొట్టిపారేసింది. ఉక్రెయిన్ దేశంలో జీవ ఆయుధాలను ఉత్పత్తి చేయడానికి ఎటువంటి ప్రయోగశాలలు లేవని అమెరికా పేర్కొంది. మార్చిలో అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ మాట్లాడుతూ ఐరోపాలో యునైటెడ్ స్టేట్స్ రసాయన, జీవ ఆయుధాలను కలిగి లేదని చెప్పారు. "ఇది నిజం కాదు. నేను మీకు హామీ ఇస్తున్నాను" అని ఆయన వాషింగ్టన్‌లో యుఎస్ వ్యాపార ప్రముఖుల సమావేశంలో చెప్పారు. జార్జియాలోని ల్యాబ్‌లో యునైటెడ్ స్టేట్స్ రహస్యంగా జీవ ప్రయోగాలు చేస్తోందని రష్యా గతంలో ఆరోపించింది.

# వచ్చేసారైనా రియల్ మిస్టర్ బీన్‌ని పంపండి

**పాకిస్తాన్‌ను ట్రోల్ చేసిన జింబాబ్వే అధ్యక్షుడు**






జింబాబ్వే: టి20 ప్రపంచ కప్‌లో పాకిస్తాన్‌పై చారిత్రాత్మక విజయం తర్వాత జింబాబ్వే అధ్యక్షుడు 'ఫేక్ మిస్టర్ బీన్' మీమ్‌తో పాకిస్తాన్‌ను ట్రోల్ చేశారు. గత కొన్ని రోజులుగా జింబాబ్వే, పాకిస్తాన్ లోని క్రికెట్ అభిమా నులు నాన్-క్రికెటింగ్ సమస్యపై మాటల వాగ్వాదానికి దిగారు. రెండుదేశాలమధ్య సాగుతున్న ఆ జగడం మిస్టర్ బీన్ వివాదం. ఇప్పుడు సోషల్ మీడియా యుద్ధాన్ని తదుపరి స్థాయికి తీసుకువెళ్లి జింబాబ్వే అధ్యక్షుడు స్వయంగా బాబర్ అజామ్ నేతృత్వంలోని మెన్ ఇన్ గ్రీన్‌తో జరిగిన టి20 ప్రపంచ కప్మ్యాచ్‌లో గెలిచిన తర్వాత మిస్టర్ బీన్ మీమ్‌తో ట్విట్టర్ పోస్ట్ లో పాకిస్తాన్‌ను ట్రోల్ చేశారు. టి20 ప్రపంచ కప్‌లో భాగంగా పెర్త్‌లో జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వే పాకిస్తాన్‌కు షాకిచ్చిన తర్వాత రిపబ్లిక్ ఆఫ్ జింబాబ్వే ప్రెసిడెంట్ మిస్టర్ ఎమ్మెర్సన్ దంబుడ్జో మ్నాంగాగ్వా వచ్చేసారైనా నిజమైన మిస్టర్ బీన్‌ను పంపాలని పాకిస్తాన్‌కు సలహా ఇవ్వాలని ట్వీట్ చేశారు.

# పార్టీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేద్దాం : వైవిబి రాజేంద్రప్రసాద్




ఫ్లోరిడా (చైతన్యరథం) అక్టోబర్ 27: అమెరికా దేశంలో ఫ్లోరిడా రాష్ట్రంలోని టాంపా నగరంలో ఎన్ఆర్ఐ టిడిపి ఆధ్వర్యంలో జరిగిన మీట్ అండ్ గ్రీట్ సభకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది... ఏపీ అంటే అభివృద్ధికి చిరునామాగా నిలిచిందన్నారు. కానీ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అరాచకం,అవినీతి,అక్రమాలకు ఏపీ నిలయంగా మారిపోయిందన్నారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్ళీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెంది ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పనిచేసి రాష్ట్రంలో టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. టీడీపీ సీనియర్ నాయకులు ఏ.వీ రమణ మాట్లాడుతూ... జగన్‌రెడ్డి తన సైకో మనస్తత్వంతో కుల, మత, ప్రాంత మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ అన్ని వర్గాల ప్రజలను భయపెడుతూ రాక్షసానందం పొందుతున్నారని అన్నారు. చంద్రబాబు పాలనలో ప్రవాస భారతీయులు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహంగా ముందుకు వచ్చేవారని కానీ ప్రస్తుత జగన్ అరాచక పాలనలో ప్రవాస భారతీయులు ఏపీకి రావడానికే భయపడుతున్నారని ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నాట్స్ చైర్మెన్ గుత్తికొండ శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త దేవయ్య పగిడిపాటి, ప్రముఖ ఐ.టీ కంపెనీ అధినేత వీరమాచినేని శ్రీధర్, శ్రీనాథ్‌రావుల, శ్రీనివాస్ మల్లాది, అజయ్ దండమూడి, ప్రశాంత్ పిన్నమనేని, శివ తాళ్లూరి, ప్రసాద్ కొసరాజు ,నాగేంద్ర తుమ్మల తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీని గెలిపిద్దాం... జగన్ పాలనకు చరమగీతం పాడుదాం



కళ్యాణదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 27: రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ తరుపున పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తరుపున పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారి ఎన్నిక కోసం పెద్ద ఎత్తున పట్టభద్రులైన యువతీ, యువకులు, మేధావులు ఓటరుగా నమోదు చేసుకునేల అవగాహన కల్పించాలన్నారు. పట్టబద్రుల ఎన్నికలు వచ్చే ఏడాది మార్చిలో జరుగుతాయి కాబట్టి సాధారణ ఎన్నికలకు ముందు జరిగే ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మన అభ్యర్థిని గెలిపిస్తే జగన్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపగలమే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, చౌళం మల్లికార్జున, రాష్ట్ర రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, స్థానిక టీడీపీ నాయకులు మండల పార్టీ కన్వీనర్ డీకే రామాంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఒంటిమిద్ది తలారి సత్తి, మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆర్టీ శివశంకర్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజనేయులు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు వైపి రమేష్, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, మాజీ వైస్ ఎంపీపీ గోళ్ళ వెంకటేశులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు గౌని శ్రీనివాసరెడ్డి, అబ్దుల్ రహిమాన, సెంట్రల్ స్పోర్ట్స్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ జీవీ అంజనేయులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందురాజులు, పట్టణ ఉపాధ్యక్షుడు కునే సాయినాథ్, మాజీ కౌన్సిలర్లు కృష్ణమోహన్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# శావల దేవదత్ ఆధ్వర్యంలో ఓటర్ వెరిఫికేషన్



తిరువూరు (చైతన్యరథం) అక్టోబర్ 27: వుట్రెల గ్రామంలో, గ్రామ నాయకులతో, బూత్ కన్వీనర్లుతో కలిసి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్, ఓటర్ వెరిఫికేషన్, మార్పులు, చేర్పులు గురించి చర్చించారు. అలాగే సెక్షన్ ఇన్‌ఛార్జిల నియమాకాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవదత్‌తో పాటు క్లస్టర్ ఇన్చార్జ్ కవులూరి రాజా, మండల అధ్యక్షులు మట్ట వేణు, గ్రామ అధ్యక్షులు దొడ్డ కృష్ణరెడ్డి, లీగల్ సెల్ నాయకుడు ఆనంద్ స్వరూప్, కొమ్మినేని రాజేష్ ఖన్నా, గాదె గణపతిరావు, రాయపూడి నాగేశ్వర రావు, రావూరి నాగేశ్వరరావు, మోరంపుడి జగదీష్, దార్ల రాజేష్, కొక్కిరగడ్డ శేఖర్, పిల్లి పాపారవు, మొరంపూడి రమేష్, కనపర్తి సుందరరావు, దార్ల హరీష్, రాములు, మోదుగు రాంబాబు, మట్టకొయ్య వెంకటేశ్వరరావు, ఏలమర్తి వెంకటేశ్వరరావు, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

● ప్రతి ఒక్కరూ ఓటర్ వెరిఫికేషన్ ఆధార్‌తో లింకు చేయించుకోవాలి



కాకినాడ జిల్లా కిర్లంపూడి అక్టోబర్ 26: కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి, భూపాలపట్నం గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ముందుగా జ్యోతుల నవీన్ పాదయాత్రకు ఘన స్వాగతం అందించి విజయవంతం చేసిన గెద్దనాపల్లి, భూపాలపట్నం గ్రామ టిడిపి నాయకులకు అభినందనలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లి ఈ ప్రభుత్వంపై పోరాటం చేయాలని రాబోయే ఎన్నికల నాటికి తెలుగుదేశం పార్టీ తిరుగులేని శక్తిగా నిలబడి అధికారులు రావడానికి మీరందరూ తగిన సమయం కేటాయించి పార్టీ కోసం పనిచేయాలని జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. సభ్యత్వ నమోదు, ఓటర్ల నమోదు, ఆధార్‌కు ఓటు హక్కు లింకు చేసుకోవడంవంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి కాశి బాబు, గండేపల్లి మండల టిడిపి రైతు అధ్యక్షులు అడబాల భాస్కరరావు, గెద్దనాపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బిశెట్టి సూరిబాబు గెద్దనాపల్లి మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకట శివ, గుడాల చిట్టిబాబు, బీసెట్టి ఆదినారాయణ, మొయిల అప్పారావు, మొల్లేటి గంగారావు, మొల్లేటి త్రిమూర్తులు, గెద్దనాపల్లి భూపాలపట్నం గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : బివి



ఎమ్మిగనూరు (చైతన్యరథం) అక్టోబర్ 27: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, వెంటనే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నియోజకవర్గ టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మిగనూరు మండలంలోని కలుగొట్ల, కె నాగలాపురం గ్రామాలలో పర్యటించారు. అధిక వర్షాలకు దెబ్బతిన్న మిర్చి, పత్తి పంటలను పరిశీలించారు. అనంతరం కె.నాగలాపురం గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. పెంచిన నిత్యావసరాల ధలు, ఆర్టీసీ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాలి

● నూజివీడులో ముద్దరబోయిన పర్యటన



నూజివీడు (చైతన్యరథం) అక్టోబర్ 27: మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా గురువారం నూజివీడు పట్టణం 14వ వార్డు (అంకమ్మ తల్లి గుడి ఏరియా)లో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పర్యటించి ఇంటింటికి కరపత్రాలు పంచి జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీరకుమార్, కౌన్సిలర్ దాసరి స్వామి, గోల్లు దుర్గాదేవి, మాజి కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, కందుపల్లి చెన్నారావు, వేమూరి కృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు తలపంటి రాజశేఖర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు హరికోటి సంగీతరావు, బీసీ సెల్ నాయకులు తాళం వెంకటేశ్వరరావు, 14 వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు రాజు, లాగు కుమార్ బాబు, మరీదు నాగేంద్రరావు, సాంబశివరావు, జయలక్ష్మి, చింతపాటి ఏడుకొండలు, చల్లిపాము వెంకటేశ్వరరావు, షేక్ వజీర్, రాయి రంగారావు, గోళ్ళ చింతలు, ఆలూరి నాగేశ్వరావు, కాటూరి దుర్గాప్రసాద్, షేక్ మునాఫ్, కందోజి, తురక మాణిక్యాలరావు, తుమ్మలపల్లి అశోక్, నల్లిబోయిన కోటేశ్వరావు, తేనేటి కిరణ్, బాణవతు రవి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలి

● బొగ్గుల ప్రవీణ్ కుమార్ డిమాండ్




కర్నూలు (చైతన్యరథం) అక్టోబర్ 27: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని టీఎన్ఎస్ఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. కర్నూలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్లమెంట్ జనరల్ సెక్రటరీ బొగ్గుల ప్రవీణ్ మాట్లాడుతూ... జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదలచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మెగా డీఎస్సీని ఏడు సార్లు నిర్వహించారని ఒక లక్షా 70 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 50 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మూడున్నర సంవత్సరాల కాలంలో ఒక డీఎస్సీని కూడా నిర్వహించడం సిగ్గుచేటని ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని తెలిపి హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటని తెలిపారు. పోలీస్ శాఖలో రాష్ట్రంలో 20వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయాలని తెలిపారు. జగన్‌రెడ్డి నిరుద్యోగులను నిండా ముంచేశారని, నిరుద్యోగభృతిని సైతం పూర్తిగా రద్దు చేయడం దారుణమన్నారు. ప్రత్యేక హోదా తీసుకొస్తామని పరిశ్రమలు తీసుకొస్తామని నిరుద్యోగ వ్యవస్థను రూపు మాపుతామని హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చాక మాత్రం ప్రత్యేకహోదా కోసం పోరాటం చేయడమే లేదని ఎంపీలు రాజీనామా చేయలేదన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు ఇంతవరకు తీసుకురాలేదని రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి బజార్‌అన్న, తెలుగు యువత కర్నూలు పార్లమెంటు అధికార ప్రతినిధి నరసింహ, టీఎన్ఎస్ఎఫ్ కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు శాంతిరాజు, టీఎన్ఎస్ఎఫ్ కర్నూల్ పార్లమెంటు అధికార ప్రతినిధి రామ్ ప్రకాష్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితుల్ని ఆదుకున్న బొరగం



పోలవరం (చైతన్యరథం) అక్టోబర్ 27: బుట్టాయిగూడెం మండలం రెడ్డి గణపవరం గ్రామంలో తురక ఈదమ్మ నివాస గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు వారిని పరామర్శించి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం అందించటం జరిగింది. పార్టీ తరుపున అండగా ఉంటామని అధైర్య పడవద్దని అన్నారు. వారివెంట గ్రామ పార్టీ అధ్యక్షులు చిలకమూడి సుధాకర్, రాష్ట్ర ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు, బొబ్బర ఎలీషా కుసులూరి శ్రీను పసుమర్తి భీమేశ్వరరావు ఆచంట శ్రీనివాస్ ఆరేపల్లి సత్యనారాయణ కోర్స దుర్గారావు, బొబ్బర సందీప్, తుంపాటి చిన్న సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన

● బచ్చుల అర్జునుడు మండిపాటు



గన్నవరం (చైతన్యరథం) అక్టోబర్ 27: రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతోందని, రైతుల మెడలకు మీటర్ల పేరుతో ఉచ్చు బిగిస్తోందన్నారు. బాపులపాడు మండలము బండారుగూడెం మరియు రేమల్లి గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనమండలి సభ్యుడు మరియు టీడీపీ ఇన్‌ఛార్జ్ బచ్చుల అర్జునుడు హాజరైయ్యారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగిస్తున్నారు. జగన్ సర్కార్ ఈఆర్సీ ఆదేశాలను బుట్ట దాఖలు చేస్తుంది. సాగు మీటర్లపై కేంద్రం మాటే తనకు వేదవాక్కు అని జగన్ సర్కార్ అంటుంది అని తెలిపారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సైతం సాగు మీటర్లపై వెనకడుగు వేస్తుంటే వైసీపీ ప్రభుత్వం మాత్రం సాగు మీటర్లు బిగింపుపై ఉత్సాహం చూపిస్తుందని ఎద్దేవా చేశారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలో సాగు మీటర్లు పెట్టేది లేదని తేల్చేసింది. రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటున్న వైయస్ జగన్ ఏ రాష్ట్రంలో అమలు చేయని వ్యవసాయ పంప్ సెట్లకు డిజిటల్ మీటర్లు అమర్చటం అవి వివేక చర్యగా అభివర్ణించారు. రైతులకు ఉచిత విద్యుత్ ఎగగొట్టటానికి మాత్రమే ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగిస్తున్నాడని అన్నారు. రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పులపాలై ఆత్మ హత్యలకు పాల్పడుతున్న ఈ సందర్భంలో ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రైతులను కోలుకోలేని దెబ్బ తినే విధంగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతుల పట్ల మీకు ఏ విధమైన ప్రేమ అభిమానాలు ఉంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు మేము వ్యతిరేకమని కేంద్రానికి లేఖ వ్రాయవలసిందిగా కోరారు. ఆంధ్రప్రదేశ్లో ప్రజలు అన్నీ గమనిస్తున్నారని సమయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. 2024 ఎలక్షన్లలో వైయస్సార్ సిపి ప్రభుత్వానికి డిపాజిట్లు కూడా దక్కవు అని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చిరుమామిళ్ల సూర్యం, బండారుగూడెం గ్రామం పార్టీ అధ్యక్షుడు బేతాళ జోజి బాబు, రేమల్లె గ్రామ పార్టీ అధ్యక్షుడు యనమదల శ్రీనివాసరావు, కొండేటి నాగరాజు, కొండేటి ఏసుబాబు, వెంకన్న, రాజులపాటి నాగరాజు, బొర్రా రాంబాబు, పామర్తి రాంబాబు, రాపర్ల మధుసూదన్ రావు, గుడివాడ విజయానంద్, ఆంబోతు సత్యనారాయణ, బెజవాడ నాగ ప్రసాద్, శరత్ బాబు, కిషోర్, తుమ్మల సోమశేఖర్, వడ్లమూడి దుర్గాప్రసాద్, రాంబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు వెంటనే క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించాలి

● జగ్గయ్యపేటలో శ్రీరాం రాజగోపాల్ డిమాండ్



జగ్గయ్యపేట (చైతన్య రథం) అక్టోబర్ 27: 2021 ఖరీఫ్ మిర్చి పంట వేసిన రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని శ్రీరాం రాజగోపాల్ తాతయ్య డిమాండ్ చేశారు. తెలుగు రైతు సంఘం నాయకులతో కలిసి ముందుగా ఎన్టీఆర్ సర్కిల్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మార్కెట్ యార్డులో అగ్రికల్చర్ ఏవోకి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ... వైఎస్ఆర్ ప్రభుత్వం 2021లో ప్రకటించిన క్రాఫ్ ఇన్సూరెన్స్ ఎకరాకు 48,329 రూపాయలు జగ్గయ్యపేట నియోజకవర్గంలో మిర్చి పంట వేసిన సుమారు 1500 మంది రైతులకు రూ.18కోట్ల వరకు రావాల్సి ఉండగా ఆ నష్టపరిహారాన్ని 2022 అక్టోబర్ వరకు కూడా అందలేదన్నారు. 2021 సంవత్సరం మిర్చి పంట వేసి ఆర్‌బీకే కేంద్రాల్లో పలు కారణాలవల్ల నమోదు కానటువంటి రైతులు కూడా చాలామంది ఉన్నారని ఆ రైతులకు కూడా నమోదు చేయించి, మిగిలిన రైతులకు రావాల్సిన క్రాప్ ఇన్సూరెన్స్‌ను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల తరపున తెలుగుదేశం ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని రాజగోపాల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొఠారి సత్యనారాయణ ప్రసాద్, గద్దం హుస్సేన్ (ఏసుబాబు), అడుసుమల్లి ప్రభాకర్, జామ ఆనందరావు, ఉయ్యూరి అప్పారావు, చెరుకూరి వాసుదేవరావు, చెరుకూరి సాంబశివ రావు, తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాల నాయకులు, వార్డు కౌన్సిలర్లు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో ప్రభుత్వం విఫలం

● కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి నిరసన



మంత్రాలయం (చైతన్యరథం) అక్టోబర్ 27: పరిపాలనలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సాగునీటి వ్యవస్థను పటిష్ట పరుచుకోవాల్సిన ప్రభుత్వం ఆదిశగా చర్యలు చేపట్టడం లేదని మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆదోని, ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి మోకా తాలుకా వద్ద ఉన్న బరదనహాల్ కాలువ వంతె వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఇటీవల బరదనహాల్ దగ్గర ఉన్న కాలువ వంతెన పిల్లర్ కూలి దిగువ ఉన్న ఆయకట్టు రైతులకు నీళ్లు రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే వంతెనను పూర్తిస్థాయిలో నిర్మించాలని డిమాండ్ చేశారు. పరిపాలనలో వైయస్సార్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులకు కర్ణాటక ప్రభుత్వం ఇంత అన్యాయము చేస్తూంటే వైసీపీ నాయకులు కనీసం పట్టనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి, సోదరుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... కర్ణాటక ప్రభుత్వం ఏపీకి రావాల్సిన నీటిని అక్రమంగా అడ్డుకుంటుందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో స్థానిక రైతులు నీరు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తుంగభద్ర కాలువకు ఏర్పడిన మర్మమత్తులను వెంటనే పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని, ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాలు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ నాయకులు పాల్గొన్నారు.

## ముడుపుల కోసమే పవర్ ప్లాంట్ ప్రైవేటు పరం చేస్తున్నారు

● కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆగ్రహం



నెల్లూరు (చైతన్యరథం) అక్టోబర్ 27: కేవలం ముడుపుల కోసమే పవర్ ప్లాంట్‌ను ప్రవేటు పరం చేస్తున్నారని కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం నెల్లూరు జిల్లా పర్యటనకు వస్తున్న సమయంలో తమను పోలీసులు కావాలనే హౌస్ అరెస్టు చేయించడాన్ని నిరసిస్తూ ఇంట్లోనే నిరసన దీక్ష చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌ను ప్రారంభించారని, తండ్రికి తగ్గ తనయుడులా ఉండాల్సిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రిని అమ్మేస్తున్నాడని విమర్శించారు. థర్మల్ పవర్ స్టేషన్ కోసం 400 మంది రైతులు భూములు ఇచ్చారని 1400 మంది కార్మికులు ఉన్నారని చంద్రబాబు నాయుడు 800 మెగావాట్ల ఉత్పత్తి పెంచారని తెలిపారు. దానికి మరో 800 వాట్లను పెంచి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జాతికి అంకితం చేయబోతున్నారని జాతికి అంకితం చేయడం మంచిదేనని కానీ ప్రైవేటీకరణ చేయడం సబబు కాదని సూచించారు. ఏపీ జెన్కో కార్మికులతో కలిసి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నాయకత్వంలో 280 రోజులు ధర్నా నిర్వహించామని, ధర్నా నిర్వహించిన దానికి సమాధానం లేదని అన్నారు. అతనికి కాకినాడలో ఉన్న రాయలసీమలో ఉన్న థర్మల్ పవర్ స్టేషన్లు ఎందుకు ఇవ్వలేదని బాగా నడుస్తున్న పవర్ ప్లాంట్ వారికి ఇచ్చి ఎన్నికల్లో డబ్బులు తీసుకోవాలని ఆలోచిస్తున్నారని విమర్శించారు. కార్పొరేషన్ పరిధిలో సైడు కాలువలు కట్టాలంటేనే వేరే వారికి టెండర్లు వేసే అవకాశం ఇవ్వడం లేదని అలాంటిది 23 వేల కోట్ల టెండర్లు వేరే వారికి అవకాశం ఇస్తారా అని ఎద్దేవా చేశారు. కేవలం ముడుపుల కోసమే ఆదానికి థర్మల్ పవర్ ప్లాంట్ ను కట్టబెడుతున్నారని 1400 మంది కార్మికులను రోడ్డును పడేస్తున్నారు అని అన్నారు. నిరసన కూడా తెలిపే స్వేచ్ఛ లేకుండా పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నారని పోలీసు వ్యవస్థ పై గౌరవంతో నోటీసులను అంగీకరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కప్పిర శ్రీనివాసులు, కువ్వారపు బాలాజీ, గంగాధర్ రెడ్డి, పసుపులేటి మల్లిఖార్జున, పెంచల్ నాయుడు, ఆకుల హనుమంత రావు, తంబి సుజన్ కుమార్, రేవతి, ఎద్దల రవి, అబ్దుల్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఆత్మీ సమ్మేళనం కాదు... బీసీ నయవంచన చేపడితే బాగుంటుంది : వేములకొండ శ్రీనివాస్



గుంటూరు (చైతన్యరథం) అక్టోబర్ 27: గురువారం వైకాపా నేతలు నిర్వహించిన బీసీ సమ్మేళనంపై గుంటూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ అధ్యక్షతన టిడిపి జిల్లా మరియు రాష్ట్ర బీసీ నాయకులతో హిందూ కాలేజ్ సెంటర్లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... వైకాపా బీసీ ఆత్మీయ సమ్మేళనం కాదు, బీసీ నయవంచన, దమణకాండ సమ్మేళనమని, వైసీపీ తన ఉనికిని కాపాడుకునేందుకే బీసీ ఆత్మీయ సమ్మేళనం పేరుతో డ్రామాలాడుతుందన్నారు. బీసీలకి ఏమి చేసారని బిసిల సమ్మేళనం నిర్వహిస్తున్నారో వైకాపా నేతలు చెప్పాలి? మూడున్నరేళ్లలో 30 మంది బీసీలను పొట్టన పెట్టుకున్నందుకా..? 650 మంది బీసీలపై దాడులు, అక్రమ కేసులు పెట్టి వేధించినందుకా? బీసీ సమ్మేళనం నిర్వహిస్తుంది? అని ప్రశ్నించారు. బిసిలకు చెందిన 8 వేల ఎకరాల అసైన్డ్ భూములు లాక్కున్నందుకా..? 30 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించినందుకా..? ఆధరణ పథకం రద్దు చేసి చేతివృత్తుల వారిని దెబ్బతీసినందుకా? బిసిలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్లు కోత విధించి 16,800 మందికి రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేయడం బిసిలను ఉద్ధరించడమా అని ప్రశ్నించారు. బిసిలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామంటూ హడావుడి చేయడం తప్పితే మూడున్నర సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడం బిసిల ద్రోహం కాదా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మాదల చిన్నకొండలరావు, బట్రాజు సాధికారిక కమిటీ సభ్యుడు హనుమంతు రాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శులు గట్టి శ్రీనివాసరావు, వంగర ఏడుకొండలు, జిల్లా కార్యదర్శిలు గొడుగు శంకర్, సురే శ్రీనివాసరావు, మేకపోతుల సోమశేఖర్ గౌడ్, బత్తిన శంకర్, మేడూరి శివరామ బ్రహ్మ, దాసరి రావణ్ తదితర తెదేపా బీసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రత్యర్థుల కుట్రలను ముందుగానే పసిగట్టాలి

**● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ**



**గుంటూరు (చైతన్యరథం) అక్టోబర్ 27:** ఎన్నికల సమయం దగ్గరపడేకొద్దీ ప్రత్యర్థుల కుయుక్తులు, కుట్రలను ముందుగానే పసిగట్టి దానికి అనుగుణంగా ముందు జాగ్రత్తతో వ్యవహరించాలని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహన్ కృష్ణ అన్నారు. స్థానిక నరసరావుపేట పార్టీ కార్యాలయంలో జరిగిన టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పార్టీ గెలుపులో బూత్ కమిటీ ఇన్‌చార్జ్‌లే ఎంతో కీలకమని మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. రానున్న ఎన్నికలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మారనున్నాయని చెప్పారు. బూత్ పరిధిలోని ప్రతి ఓటర్‌ను కలసి వారి వివరాలను సేకరించాలన్నారు. అంతే గాక టీడీపీ అధికారంలోకి రావటం ఆవశ్యకతను ఓటరుకు వివరించాలన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ అస్తవ్యస్త విధానాలతో పడుతున్న ఇబ్బందులను వివరించటంతోపాటు రాష్ట్రం దివాళా తీస్తున్న విధానాన్ని తెలియజేయాలని చెప్పారు. అధిక వసూలు చేస్తున్న ప్రభుత్వ వైఖరిని ప్రజల్లో ఎండగట్టాలన్నారు. ఈ సమావేశంలో హెచ్‌ఆర్‌డి డైరెక్టర్ వల్లెపు నాగేశ్వరరావు, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, రాష్ట్ర రైతు కార్యదర్శి కడియం కోటి సుబ్బారావు, జిల్లా అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు అబ్బూరి శ్రీనివాస్‌రావు, దండ శివరామకృష్ణ, గాడిపర్తిసురేష్, కొవ్వూరి బాబు, కావూరి శ్రీనివాస్‌రావు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గిద్దల వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు చితిరాల బాబు, పొత్తూరి శ్రీనివాస్‌రావు, బాషా, హనుమ ప్రసాద్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# గాంధేయవాదంతో ప్రజల మన్ననలను పొందుతున్న గద్దె రామ్మోహన్

**● సీనియర్‌నేత వర్ల రామయ్య**



**విజయవాడ తూర్పు (చైతన్యరథం) అక్టోబర్ 27:** నియోజికవర్గంలో కొందరు రౌడీయిజంతో గెలవాలని చూస్తున్నారని, వారి రౌడియిజం సేవా తత్పరుడైన గద్దెరామ్మోహన్ ముందు మోకరిల్లక తప్పదని, గద్దె రామ్మోహన్ గాంధేయవాదంతో ప్రజల మన్ననలను పొందుతున్నారని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య కొనియాడారు. గురువారం ఉదయం 18వ డివిజన్ రాణీగారి తోటలోని మునిటవర్స్ వద్ద ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా గద్దె రామ్మోహన్ ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ముఖ్యఅతిధిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 600 మందికి కంటి పరీక్షలు చేయగా 450 మందికి కళ్లజోళ్లు, 100 మందికి కంటి ఆపరేషన్లకు వైద్యులు సూచించారు. అలాగే పక్షవాతంతో ఇబ్బంది పడుతున్న వాలంటీర్ తిలక్కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని రామ్మోహన్ అందజేశారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ అన్న ఎన్టీరామారావు స్ఫూర్తిని కొనసాగిస్తూ, గాంధీ మార్గంలో అహింసా పద్ధతిలో రాజకీయాలు చేస్తున్న వ్యక్తి గద్దె రామ్మోహన్ అని పేర్కొన్నారు. అనేక మందికి ఆదర్శంగా నిలుస్తూ, రాజకీయాలను సేవా తత్పరతతో చేస్తున్న వ్యక్త గద్దె అని కొనియాడారు. గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక సేవా సంస్థలాగా పనిచేస్తుందని,



ఎన్టీఆర్ స్ఫూర్తి కొనసాగింపులో భాగంగా ఆయన శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రతినెలా నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇటీవల ఒక పాఠశాల విద్యార్థినికి కనుగుడ్డు బయటకు వచ్చి, తోటివారు చూడడానికే భయపడుతున్న తరుణంలో, సదరు విద్యార్థిని తండ్రి కోరిక మేరకు రూ.3,00,000లతో ఆపరేషన్ చేయించడం జరిగిందన్నారు. పేరుకు శిబిరాలు నిర్వహించి చేతులు దులుపుకోకుండా ఒక చిత్తశుద్ధితో ఆ శిబిరాలకు పరిపూర్ణత కల్పిస్తూ ఎంత ఖర్చయినాసరే భరించి కంటి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకొని నేత్ర వైద్య శిబిరం వద్ద మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి చిరుమామిళ్ల సాంబశివరావు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమములో ఇస్రం డానియేలు, పోలిపల్లి ముని, వేముల దుర్గారావు, మైలుమూరి పేరుబాబు, జాస్తి సాంబశివరావు, ఎస్. ఫిరోజ్, చెన్నుపాటి గాంధీ, పగడాల వెంకటేశ్వర రెడ్డి, కొక్కిరి తిరుపతయ్య, పొట్లూరి సాయిబాబు, రాయి రంగమ్మ, మొకర ఆది బాబు,వేల్పుల ప్రదీప్, ఉషారాణి, షేక్ అమీనా, మోటేపల్లి చిన్నా, రత్నం రమేశ్, మొకర రమణ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో ఎస్టీ, ఎస్సీలకు రక్షణ లేకుండా పోయింది

**● కాగిత కృష్ణ ప్రసాద్ ధ్వజం**



**పెడన (చైతన్యరథం) అక్టోబర్ 27:** జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని ఎస్టీ, ఎస్సీలకు రక్షణ లేకుండా పోయిందని నియోజకవర్గ టీడీపీ నేత కాగిత కృష్ణప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ వర్గ సమ్మేళన సభలో ఆయన పాల్గొన్నారు. వైఎస్‌ఆర్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు జరుగుతున్న అన్యాయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య దర్శి గోపి నాగబాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి రతనకుమారు,రూరల్ మండల జెడ్పీటీసీ వెంకట నగేష్, రాష్ట్ర యూత్ కార్యదర్శి, మండలాల టీడీపీ అద్యక్షులు పోతన లక్ష్మి నరసింహ స్వామీ, శలపాటీ వీరప్రసాద్, ఓడుగు తులసీరావు, యక్కల శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శిలు శీరం ప్రసాద్, బొర్రా కాశీ, పిన్నెంట్టి రత్తయ్య, సిరివేళ్ల శ్రీను, ఎస్సీసెల్ 4 మండలాల అద్యక్షులు టౌన్ కమ్మఘంట్టి వెంకటేశ్వరరావు, మండలాల అధ్యక్షులు చింతగుంట్ట కృష్ణ, భూపతి రమేష్, అమృతాలరావు బొడ్డు చినబాబు, త్నాఫ్ జక్కరై, మరియు గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు వేముల ప్రసాద్, దాసరి రవి చందు, నాలుగు మండలాల టౌన్, ఎస్సీ,ఎస్టీ సోదరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెచ్చిపోతున్న వైసీపీ గూండాలు

**● హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు : బొజ్జల సుధీర్‌రెడ్డి**



**శ్రీకాళహస్తి (చైతన్యరథం) అక్టోబర్ 27:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకుడు సంపత్‌ను అధికార పార్టీ నాయకులు హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేస్తున్నారని నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ బొజ్జల సుధీర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపత్ భౌతిక కాయనికి గవర్నమెంట్ హాస్పిటల్ నందు నివాళులర్పించి నిందితులను కఠినంగా శిక్షించాలని, లేకపోతే ధర్నా చేపడతామని హెచ్చరించారు. ప్రశ్నించిన వ్యక్తిపై దాడులకు పాల్పడటం, చంపడం వైసీపీ నేతలకు పరిపాటుగా మారిందని, రాష్ట్రంలో రోజు రోజుకు దారుణాలు పెరిగిపోతున్నా జగన్‌రెడ్డి కనీసం పట్టించుకోవడం లేదన్నారు.

# దోచుకోవడమే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన

● బడేటి చంటి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



ఏలూరు (చైతన్యరథం) అక్టోబర్ 27: 46వ రోజు ప్రజా చైతన్య యాత్రలో భాగంగా అన్ని వర్గాలను ఎలా మోసం చేయాలి, పేద ప్రజలను ఎలా దోచుకోవాలన్న రీతిలో జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి దుయ్యబట్టారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకు ఆయన ప్రజా చైతన్యం పేరుతో చేపట్టిన పాదయాత్ర రెండవ విడత గురువారం స్థానిక 1, 2 డివిజన్ల పరిధిలో చేపట్టారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించటంతో పాటు ప్రభుత్వ తీరును ఎండగడుతూ ముద్రించిన కరపత్రాలను బడేటి చంటి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత మూడున్నరేళ్ల నుంచి పేదల జీవితాలతో ఆటలాడుతోందని విమర్శించారు. నిత్యావసరాల ధరలు దారుణంగా పెంచి పేదలకు పప్పుబెల్లాలు మాదిరిగా మూడు పథకాలతో లబ్ధి చేకూరుస్తున్నట్లు వై.సి.పి ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని ఆరోపించారు. సంక్షేమం ముసుగులో ప్రభుత్వం ఆర్భాటం చేయడం తప్ప పేదల జీవితాల్లో ఎటువంటి మార్పులు చోటు చేసుకోలేదన్నారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే వారికి బహుమతిగా కష్టాలు, రాక్షస పాలన అందించారని బడేటి చంటి మండిపడ్డారు. ఒక్క అవకాశమంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నరకం చూపిస్తుండడంతో ప్రజలు భయపడిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని బడేటి చంటి ఎద్దేవా చేశారు. జగన్ పాలనపై ప్రజల్లో పూర్తిగా నమ్మకం పోయిందని, బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ అమరావతి అశోక్, గుండు శివాజీ, మేడపల్లి ఏసు, సంకా బత్తుల నాగరాజు, తియ్యాల రవి, నోడగాని సురేష్, సంక బత్తుల సతీష్, సలపరెడ్డి వెంకట్రావు, కిళ్ళీ జ్యోతి,లంకపల్లి సతీష్, గరికిపూడి చంటి, వెంపల అనిల్, జి కామరాజు, వి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అంగన్‌వాడీలకు న్యాయం చేయాలి

● గుండుమల తిప్పేస్వామి డిమాండ్



శ్రీ సత్యసాయి జిల్లా (చైతన్యరథం) అక్టోబర్ 27: రాష్ట్రంలో అర్హులైన అంగన్‌వాడీలకు ప్రభుత్వం న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి డిమాండ్ చేశారు. గురువారం సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి మడకశిర సీ.డీ.పీ.ఓ కార్యాలయం వరకు ఐదు మండలాల ప్రజలతో ర్యాలీ చేపట్టారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుండుమల మాట్లాడుతూ... అంగన్‌వాడీల పోస్టుల నియామక ప్రక్రియలో అవనీతి ఆరోపణలు ఎక్కువగా జరుగుతున్నాయని డబ్బుతో అంగన్వాడి పోస్టులు అమ్ముకుంటున్నారని తక్షణమే వీటిని రద్దుచేసి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. రోస్టర్ విధానం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని, సీడీపీఓ నాగమల్లేశ్వరికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు భక్తర్, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు మంజునాథ, జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు గుడిబండ దుర్గేష్, పట్టణ కన్వీనర్లు మనోహర్, దాసిరెడ్డి, సర్పంచ్ నాగరాజు, కౌన్సిలర్ నరసింహరాజు,హనుమంతు, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బారాయుడు, మాజీ ఎంపీపీ కృష్ణప్ప, గురుమూర్తి స్వామి, అమారపురం దాదు, జయకుమార్, నాగరాజు, రఘు,మాజీ కౌన్సిలర్ మలేరోప్పం నాగరాజు,మాజీ వైస్ ఎంపీపీ గోపాల్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బాలక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి కన్నా, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల్ని పీక్కుతినడమే లక్ష్యంగా వైసీపీ పాలన

● మండిపడ్డ జయమంగళ వెంకటరమణ



కైకలూరు (చైతన్యరథం) అక్టోబర్ 27: జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ అనేక ఇబ్బందులు పడుతున్నారని, నిత్యం ప్రజలపై పన్నుల భారం మోపి ప్రజల్ని పీక్కుతినడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వ పాలన సాగుతోందని నియోజకవర్గ టీడీపీ నేత జయమంగళ వెంకటరమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏవర్గం కూడా సంతృప్తిగా లేదని, అన్ని వర్గాల వారినీ జగన్‌రెడ్డి నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. గురువారం మండవల్లి మండలం మూడుతాళ్లపాడు గ్రామంలో పర్యటించిన ఆయన బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్సీల బంధువును అని చెప్పుకుని గెలిచి ఆ ఎస్సీలకు అందాల్సిన పథకాలు తొలిగించారని, మా ప్రభుత్వంలో ఎస్సీలకు, బిసిలకు పెద్ద పీట వేశామని, అనేక రకాల పథకాలు పెట్టి కార్పొరేషన్‌లతో ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నిత్యవసరాల ధరలతో పాటు గ్యాస్, వంట నూనెలు ధరలు అధికంగా పెరిగాయన్నారు. పక్క రాష్ట్రాల వాళ్లు ఏపీని చేసి నవ్వుతున్నారని, అయినా జగన్‌రెడ్డికి ఏమాత్రం సిగ్గనిపిచడం లేదా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నారగాని వివి నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగురైతు అధికారప్రతినిధి సయ్యపరాజు గుర్రాజు, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు ముళ్ళపూడి సత్తిబాబు, గ్రామపార్టీ అధ్యక్షులు మద్దాల జయపాల్ రెడ్డి, గ్రామ పార్టీ నాయకులు వరిగంజి రెడ్డి, నియోజకవర్గ తెలుగుయువత నాయకులు బురఖా సునీల్, మండలపార్టీ ప్రధానకార్యదర్శి పళ్లెం ఏడుకొండలు, కైకలూరు మండలపార్టీ ప్రధానకార్యదర్శి పి.రాధాకృష్ణ, రాష్ట్ర యాదవ సాధికార కమిటీ కార్యదర్శి తలారి రాజేష్, జిల్లా పార్టీ వాణిజ్యవిభాగం కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కూనపరెడ్డి కోటేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కారే రాజు, తక్కెళ్లపాడు గ్రామ అధ్యక్షులు ముత్యాల జీవన్ కుమార్, కానుకొళ్లు గ్రామపార్టీ నాయకులు కోనూరి మాణిక్యాలరావు, మెండు ఆనందరావు, సింగవరపు వెంకటేశ్వరరావు, ముత్యాల గాంధీ, సింగవరపు చింతయ్య, మద్దాల బెనర్జీ, ముత్యాల కమలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ కన్వీనర్లతో కురుగొండ్ల రామకృష్ణ సమావేశం



వెంకటగిరి (చైతన్యరథం) అక్టోబర్ 27: వెంకటగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాలయపల్లి మండల పార్టీ బూత్ కన్వీనర్లతో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల మాజీ అధ్యక్షులు మస్తాన్ నాయుడు, మండల క్లస్టర్ ఇన్‌చార్జి సత్యనారాయణ, మాజీ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీహరి, మరియు యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో బాదుడే బాదుడు

పామర్రు (చైతన్యరథం) అక్టోబర్ 27: పామర్రు మండలం పెదమద్దాలి గ్రామంలో జరిగిన జరిగిన బాదుడే బాదుడు నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్లకుమార్ రాజా పాల్గొన్నారు. జగన్‌రెడ్డి పెంచిన ఛార్జీలు, నిత్యావసరాల భారాలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శిలు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, ఈడే నాని, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు కొల్లివర ప్రభాకర్, అడుసుమిల్లి శ్రీనివాసరావు, దేవరపల్లి రామకోటేశ్వరరావు, బలిపర్రు సర్పంచ్ నిమ్మగడ్డ సుధాకర్ బాబు, గంటయ్య, వల్లూరుపల్లి గణేష్, గ్రామ పార్టీ నాయకులు, మట్టా వెంకటేశ్వరరావు, తాడిశెట్టి వెంకటేశ్వరావు, పార్లమెంట్ నాయకులు, చాట్ల రమేష్, దళిపర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


వాడుకున్నాడు
వదిలేశాడు
కోడి కత్తి శీను తల్లికి కనీసం
అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదు..
దళితులంటే
అంత చులకనా?
గురువారం 27-10-2022
ధర (Price) Rs 6.50
అయ్యో...
సావిత్రమ్మ!
కోడి కత్తి శ్రీను తల్లికి కొండంత కష్టం..
పాపం..శ్రీను!
అర్జీ తీసుకునేందుకూ తీరికలేని సీఎం
ఎన్నికల ముందు విశాఖలో కోడికత్తి ఘటన
నాలుగేళ్లుగా రిమాండ్‌లో దళిత యువకుడు
కేసు దర్యాప్తు మొదలుపెట్టని ఎన్ఐఏ
రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరని సీఎం
విచారణ జరగదు.. బెయిలూ రాదు
సీఎం నుంచి ఎన్‌వోసీ కోసం తల్లి యత్నం
దరఖాస్తు ఇచ్చేందుకు తాడేపల్లికి
సారుకు తీరికలేదంటూ పంపిన సెక్యూరిటీ


బీసీలు
మళ్ళీ మోసపోరు
రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా విభజించి,
ఒక్కో జోన్‌ని ఒక్కో రెడ్డికి కేటాయించి
బీసీలకు అన్యాయం చేస్తున్న జగన్ రెడ్డి